IX. ముహమ్మద్ (స) గారి జీవిత చరిత్ర

అల్లాహు తఆలా యొక్క ఆజ్ఞలను అతని దాసులకు చేర్చు పుణ్య పురుషులను ప్రవక్త అని అందురు. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ రబీవుల్ అవ్వల్ నెలలో 12 వ తేదీన, సోమ వారమున ఉదయపు వేళ, పవిత్రమైన మక్కా నగరము నందు జన్మించిరి. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి 40వ యేట ప్రవక్త పదవి లభించినది. పవిత్రమైన మక్కా నగరములో 53 సంవత్సరములు, పవిత్రమైన మదీనా నగరములో 10 సంవత్సరములు యుండిరి. 63 సంవత్సరముల వయస్సులో 11 వ హిజ్రీ సంవత్సరమున, రబీవుల్ అవ్వల్ నెల 12 వ తేదీన సోమ వారము, చాష్త్ నమాజ్ సమయమున మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి పవిత్రమైన ఆత్మ పార్థివ శరీరము నుండి వేరయినది. (దీనియాత్ 1 జిబి, స.80)

మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తండ్రి హజ్రత్ అబ్దుల్లాహ్ గారు, తల్లి హజ్రత్ బీబీ ఆమిన. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు పుట్టుకకు రెండు నెలల పూర్వమే ఆయన గారి తండ్రి పరమపదించిరి. పసి తనములో పాలు త్రాగించిన దాది హజ్రత్ హలీమ రజియల్లాహు తఆలా అన్హా గారి పోషణలో ఐదు సంవత్సరముల వరకు ఉండిరి. తరువాత, తల్లి పోషణలో ఒక సంవత్సరము గడిపిరి. 6 సంవత్సరముల వయస్సులో మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తల్లి మరణించిరి. తరువాత తాత హజ్రత్ అబ్దుల్ ముత్తలిబ్ పోషణలో నుండిరి. 8 సంవత్సరముల వయస్సు నందు తాత గారు కూడ మరణించిరి. అటు పిమ్మట పిన తండ్రి అబూతాలిబ్ పోషణలో మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు బాల్యమును గడిపిరి.

1. హృదయమును చీల్చుట

మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, హజ్రత్ హలీమ పోషణలో యున్నప్పుడు అడవిలో మేకలను మేపుటకు వెళ్ళిరి. అప్పుడు

ఇద్దరు అల్లాహ్ దూతలు జిబ్రయీల్ అలైహిస్సలామ్ మరియు మీకాయీల్ అలైహిస్సలామ్ మంచు గడ్డలతో నిండిన బంగారు పళ్ళెమును తీసుకొని వచ్చిరి. ఆయన సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ గారి వక్షమును చీల్చి పవిత్రమైన గుండెను కోసి అందులో నుండి ముద్దగట్టి యున్న రెండు నెత్తుటి ముక్కలను తీసివేసిరి. తరువాత గుండెను పళ్ళెములో నుంచి, మంచుతో శుభ్ర పరచిరి. తరువాత గుండెను దాని స్థాన మందుంచి, వక్షమును కుట్టి వేసిరి. ఆయన సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ గారి జీవిత కాలములో వక్షమును నాలుగు పర్యాయములు చీల్చి గుండెను శుభ్రము చేయుట జరిగినది. **01.** బాల్యము నందు (పైన తెలుపబడి యున్నది), **02.** పది సంవత్సరముల వయస్సులో, **03.** ప్రవక్త పదవి లభించిన సమయమున, **04.** మేరాజ్ (గగనయాత్ర) సమయమున.

---

2. ప్రవక్త పదవి & ప్రవక్త చిహ్నము

ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ **గారికి నలుబది (40) సంవత్సరముల వయస్సులో హిరా గుహ యందు ప్రవక్త పదవి లభించినది. ముహమ్మద్** సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ **గారి రెండు భుజాల నడుమ పావురపు గ్రుడ్డు ఆకారములో ఎర్రని మాంసపు ముద్ద యుండెను.** దీనిని హజ్రత్ జిబ్రయీల్ అలైహిస్సలామ్ మరియు హజ్రత్ మీకాయీల్ అలైహిస్సలామ్ తెచ్చి యుండిరి. ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ గారి మరణము తరువాత ప్రవక్త చిహ్నము అంతమై పోయినది. ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ గారిపై అన్నింటి కన్నా ముందు "ఇఖ్రత్ సూరహ్" యొక్క సూక్తి, అన్నింటి కన్నా చివరిలో "బఖర సూరహ్" యొక్క 281వ సూక్తి "వత్తఖూ యౌమన్ తుర్జవూన .... లాయుజ్లమూన్" అవతరించినవి. ఆయన సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ గారు పరమపదించుటకు 7 లేక 21 రోజుల పూర్వము ఈ సూక్తి అవతరించినది. ఆయన సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ పై ఇరువది మూడు (23) సంవత్సరములలో పూర్తి ఖుర్ఆన్ అవతరించినది.

---

3. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి భార్యలు

మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ **గారికి 11 మంది భార్యలుండిరి. వారిని "అజ్‌వాజె ముతహ్హారాత్" (పవిత్ర భార్యలు) అని అందురు.** వారిలో తొమ్మిది మంది (9) భార్యలు ప్రవక్త సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ గారు పరమ పదించిన సమయమున బ్రతికి యుండిరి. హజ్రత్ ఖదీజహ్ రజియల్లాహు అన్హా మరియు హజ్రత్ జైనబ్ ఉమ్ముల్ మసాకీన్ రజియల్లాహు అన్హా లు మరణించి యుండిరి. మిగిలిన వారి పేర్లు: హజ్రత్ ఆయిషహ్, హజ్రత్ ఉమ్మె సల్‌మహ్, హజ్రత్ జైనబ్, హజ్రత్ ఉమ్మె హబీబహ్, హజ్రత్ హఫ్‌సహ్, హజ్రత్ మైమూనహ్, హజ్రత్ సఫియహ్, హజ్రత్ సౌదహ్, హజ్రత్ జువైరియహ్ రజియల్లాహు అన్హున్నా – వీరందరు ప్రవక్త గారి అనుచర సమాజమునకు తల్లులై యన్నారు. అందువలననే వీరిని "ఉమ్మహాతుల్ ముఃమినీన్" అని అందురు. (దీనియాత్1 యం స 26)

మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ గారు మొదటి నికాహ్ 25 సంవత్సరముల వయస్సులో హజ్రత్ ఖదీజహ్ రజియల్లాహు అన్హా తో చేసుకొనిరి. ఆ సమయమున హజ్రత్ ఖదీజహ్ రజియల్లాహు అన్హా గారి వయస్సు 40 సంవత్సరములు. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ గారు 59 వ యేట చివరి నికాహ్ హజ్రత్ మైమూనహ్ రజియల్లాహు అన్హా గారితో చేసు కొనిరి. ఆ సమయములో హజ్రత్ మైమూనహ్ రజియల్లాహు అన్హా గారి వయస్సు 36 సంవత్సరములు.

---

4. మన ప్రవక్త ముహమ్మద్ (స) గారి సంతానము

మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ గారికి **ముగ్గురు కుమారులుండిరి**. వారు: **01.** ఖాసిమ్, **02.** ఇబ్రాహీమ్ **03.** అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హుమ్ మరియు **నలుగురు కుమార్తెలు** యుండిరి. వారు: **01.** జైనబ్ **02.** రుఖయ్యా **03.** ఉమ్మె కుల్సూమ్ **04.** ఫాతిమా రజియల్లాహు అన్హున్నా. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ గారి కుమారు లందరు బాల్యములోనే పరమపదించిరి. కుమార్తెలు బ్రతికి యుండిరి. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్

సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు హ(జ్రత్ ఫాతిమా రజియల్లాహు తఆలా అన్హా గారిని మిక్కిలిగా (పేమించు చుండిరి. వీరి నికాహ్ హ(జ్రత్ అలీ (రజి) గారితో చేసిరి. వారికి హ(జ్రత్ హసన్ మరియు హ(జ్రత్ హుసైన్ రజియల్లా అన్హుమా జన్మించిరి. (దీనియాత్ 1యం/ 27)

5. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి అల్లుళ్ళు

మన (పవక్త హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి మొదటి మరియు పెద్ద అల్లుడు హ(జ్రత్ అబుల్ఆస్ రజియల్లా అన్హు గారు. రెండవ మరియు మూడవ అల్లుడు, మూడవ ఖలీఫా అయిన హ(జ్రత్ ఉస్మాన్ రజియల్లా అన్హు గారు. నాల్గవ అల్లుడు, నాల్గవ ఖలీఫ అయిన హ(జ్రత్ అలీ రజియల్లా అన్హు గారు.

6. మన ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారి మనవళ్ళు

(1) మన (పవక్త హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి అందరికన్నా పెద్ద మరియు మొదటి మనవడు, (పవక్త గారి మొదటి మరియు పెద్ద కుమార్తె ఐన హ(జ్రత్ జైనబ్ రజియల్లా అన్హా గారి కుమారుడు హ(జ్రత్ అలీ బిన్ అబుల్ఆస్ రజియల్లా అన్హుమా గారు. **(2)** రెండవ మనవడు కూడ హ(జ్రత్ జైనబ్ రజియల్లా అన్హా గారి కుమారుడే. ఇతను పుట్టిన వెంటనే మరణించుటచే ఇతని వివరములు తెలియవు. **(3)** మూడవ మనవడు (పవక్త గారి రెండవ కుమార్తె హ(జ్రత్ రుఖయ్యా రజియల్లా అన్హా యొక్క కుమారుడు, అబ్దుల్లాహ్ బిన్ఉస్మాన్ రజియల్లా అన్హుమాగారు. **(4)** నాల్గవ మనవడు (పవక్త గారి నాలుగవ కుమార్తె హ(జ్రత్ ఫాతిమా రజియల్లా అన్హా కుమారుడు హ(జ్రత్ హసన్ బిన్ అలీ రజియల్లా అన్హుమా. **(5)** ఐదవ మనువడు హ(జ్రత్ ఫాతిమా రజియల్లా అన్హా గారి కుమారుడు హ(జ్రత్ హుసేన్ ఇబ్నె అలీ రజియల్లా అన్హుమా గారు **(6)** ఆరవ మనవడు హ(జ్రత్ ఫాతిమా రజియల్లా అన్హా గారి కుమారుడు హ(జ్రత్ ముహ్సిన్ ఇబ్నె అలీ రజియల్లా అన్హుమా గారు.

7. గగన ప్రయాణము

మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు బురాఖ్ (గగన యాత్రలో ఉపయోగించిన స్వర్గపు నాలుగుకాళ్ళ జంతువు) ద్వారా మస్‌జిదె హరామ్ నుండి బైతుల్ ముఖద్దస్ వరకు మరల అక్కడ నుండి ఏడు ఆకాశములను దాటి సిద్రతుల్ మున్‌తహా (ఏడవ ఆకాశములో యున్న రేగిచెట్టు, దీనిని దాటి ఎవ్వరు వెళ్ళలేరు, ఇదే హజ్రత్ జిబ్రయీల్ యొక్క స్థావరము) మరియు అంతకన్నా ముందుకు తీసుకెళ్ళ బడిరి. ఈ యాత్రను "మెత్‌రాజ్" అందురు. అల్లాహు తఆలా మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి మెత్‌రాజ్‌లో ఐదు నమాజ్‌ల శ్రేష్టమైన కానుకను ప్రసాదించెను.

---

8. మక్కా నుండి మదీనాకు ప్రయాణము (హిజ్రత్)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు మానవ జాతిని ఏకేశ్వర నినాదమైన ఇస్లామ్ మతము వైపు ఆహ్వానించుటకు ప్రారంభించిన తరువాత మక్కా ప్రజలు, అనేక విధాలైన ఇబ్బందులకు గురి చేసిరి. చివరికి మక్కా సర్దారులు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిని చంపుటకు పూనుకొనిరి. అల్లాహు తఆలా యొక్క ఆజ్ఞచే ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు పవిత్రమైన మక్కా నగరమును వదలి మదీనాకు వెళ్ళిరి. దీనినే హిజ్రత్ అందురు.

---

9. మన ప్రవక్త (స) గారి అందచందములు

మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు మిక్కిలి పొడుగుగా గానీ మిక్కిలి పొట్టిగా గానీ కాకుండ మధ్యస్థమైన పొడవు కన్నా కొద్దిగా పొడవు కలిగి యుండిరి. ఎరుపు వర్ణము కలిగి యుండిరి. తల ఇతరుల కన్నా కొద్దిగా పెద్దదై యుండెను. ముఖము అందముగా, చంద్రుని వలె కాంతిమంతమై గుండ్రముగా యుండెను. ముఖము మిక్కిలి బిగువుగా కాకా కొద్దిగా తెరువబడి యుండినది. దంతములు సన్నగా నుండి ప్రకాశించు చుండెను,

మరియు దంతముల మధ్య కొద్దిగా సందు కూడ యుండెను. నుదురు ఇతరుల కన్నా కొద్దిగా వెడల్పుగా యుండెను. ముక్కు కొంచెము పైకి లేచి ఎత్తుగను కాంతివంతముగను ఉండెను.

మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి కండ్లు సుర్మా పెట్టినట్లుగా యుండెడివి. కంటి పాపలు నల్లగా నుండెను. కంటి లోపలి తెలుపులో ఎర్రని గీతలుండెడివి. కంటి రెప్ప వెంట్రుకలు పొడవుగను, నల్లగా సుర్మా పెట్టినట్లు యుండెను. చెంపలు నున్నగను, కొద్ది లావుగను యుండినవి. గడ్డము నిండుగను, దట్టమైన వెంట్రుకలతో కూడి యుండెను. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తన మీసములను కత్తిరించు చుండిరి. నొసటి వెంట్రుకలు సన్నముగను దట్టముగ నుండెను. రెండు వైపుల నొసటి వెంట్రుకలు కలసిపోకుండ విడివిడిగ నుండెను. ఆ రెండింటి మధ్య ఒక నరము యుండెడిది. కోపపు సమయాన అది ఉబ్బు చుండెను.

మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు కొద్దిగా ముడిపడిన, ఉంగరముల జుట్టును కలిగి యుండిరి. మెడ సన్నగా, అందముగా నుండెను. రెండు భుజాల ఎముకలు పెద్దవై యుండెను. రెండు భుజాల మధ్య స్థలము మాంసముతో నిండి యుండెను. రెండు భుజాల మధ్య ఎక్కువ ఖాళీ యుండెను.

మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి వక్షస్థలము నున్నగ, సదరముగ, వెడల్పుగ నుండెను. పొట్ట వక్షస్థలముతో సమానముగా యుండెను. వక్షస్థలము నుండి నాభి వరకు వెంట్రుకల వరుస, సన్నని గీత వలె యుండెను. చేతులు పొడవుగా నుండెను. ప్రక్కలపై వెంట్రుకలు ఉండెడివి. అరచేతులు వెడల్పుగను, మాంసముతో నిండి మెత్తగా యుండెను. చంకలు శుభ్రముగను, తెల్లగను, ప్రకాశవంతమై యుండెను.

మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి కాళ్ళు సన్నగ, ప్రకాశవంతముగ నుండెను. వాటిపై వెంట్రుక లుండెను. పాదములు మాంసముతో నిండి చదరముగా నుండెను. అరికాలు కొద్దిగా లోతు కలిగి యుండెను. చేతులు,

మరియు కాళ్ళ వ్రేళ్ళు తగినంత పొడవు కలిగి యుండెను. (షమాయిలె తిర్మిజీ)

10. మన ప్రవక్త (స) గారి సుగుణములు & అలవాట్లు

01. మన ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు నడచు నపుడు జనమును ముందు నుండి తొలగించేవారు కాదు.

02. మన ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు చేయదగిన కార్యములను ఆపేవారు కాదు. ఎవరైనా ఏదైనా కోరినపుడు, దానిని ఇచ్చే ఉద్దేశ్యమున్నచో, 'హాఁ' అనేవారు, లేనిచో ఊరుకుండే వారు.

03. మన ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు మాట్లాడే సమయములో, ఎదుటివారు తమ ముఖమును త్రిప్పుకొను వరకు, తమ ముఖమును త్రిప్పువారు కాదు. ఎవరైనా ఏదైనా రహస్యము చెప్పదలచినచో, అతని వైపు తన చెవిని ఉంచేవారు. అతను చెప్పుట పూర్తి చేయునంతటి వరకు తన చెవిని త్రిప్పేవారు కాదు.

04. మన ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు వీడ్కోలు పలుకు నప్పుడు ఈ దుఆ చేసేవారు: **అస్తౌదిఉల్లాహ దీనకుమ్ వ అమానతకుమ్ వ ఖవాతీమ అత్‌మాలికుమ్.**

05. మన ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఏదైనా ఇబ్బంది, కష్టము కలిగినచో, **అల్‌హమ్‌దు లిల్లాహిల్లజీ బినిత్‌మతిహీ తతిమ్ము స్సాలిహాత్** అనియు అయిష్టమైన విషయము కలిగినచో, **అల్‌హమ్‌దు లిల్లాహి అలా కుల్లిహాలిన్** అని పలికెడివారు.

06. మన ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిని ఎవరైనా కలిసి నపుడు, తానే ముందుగా సలామ్ చేసేవారు.

07. మన ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ఏదైన ప్రక్కచూపు చూడ వలసి వచ్చిన, ముఖము పూర్తిగా త్రిప్పి చూచెడివారు. గర్వము గల వారి వలె, కండ్ల చివర్లతో చూచెడి వారు కాదు.

08. మన ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు మిక్కిలి బిడియము కలవారు. ఎల్లప్పుడు చూపును క్రిందికి యుంచేవారు. నడిచే సమయాన

కూడ చూపు భూమిపై యుంచేవారు. సిగ్గు కారణముగా సరిగ్గా చూసేవారు కాదు.

09. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, కఠినముగా ప్రవర్తించేవారు కాదు. దయామయులై యుండుటను ఇష్టపడే వారు.

10. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, నడచు నప్పుడు కాళ్ళు బలంగా లేపు చుండిరి. మరల కొద్దిగా ముందుకు వంగినట్లుగా కాళ్ళను ఉంచు చుండిరి. పై నుండి క్రిందికి దిగు విధముగా వినయముతో కాళ్ళు ముందుకు వేయు చుండిరి.

11. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు అందరితోను ప్రేమపూర్వకముగా కలసి మెలసి యుండెడి వారు. అనగా తన గొప్ప తనమును ప్రదర్శించక, కలసి మెలసి యుండిరి. అప్పుడప్పుడు పరిహాస మాడు చుండిరి. ఎవ్వరినీ నిందించేవారు కాదు.

12. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ఎవరైనా పేదవారు లేక ముసలి వారు, తనతో మాట్లాడ దలచినచో, దారిలో ఒక ప్రక్కగా నిలబడి లేక కూర్చొని వారి మాటలు వినేవారు.

13. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, నమాజ్‌లో పవిత్ర ఖుర్ఆన్ పారాయణము చేయు చున్నచో, అల్లాహ్ యొక్క భయము కారణముగా, వారి హృదయములో కుండ ఉడికి నట్లు శబ్దము వచ్చెడిది.

14. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ఇంటివారి విషయముగా మిక్కిలి శ్రద్ధ వహించు చుండిరి. ఎవ్వరికిని ఇబ్బంది కలిగించేవారు కాదు. కాబట్టే రాత్రి పూట బయటకు వెళ్ళవలసి వచ్చినచో, నెమ్మదిగా లేచేవారు, నెమ్మదిగా చెప్పులు తొడుగుకొనేవారు, నెమ్మదిగా తలుపులు తెరిచేవారు, నెమ్మదిగా బయటికి వెళ్ళేవారు. ఇదే విధముగా ఇంటి లోనికి వచ్చే సమయము లోను నిద్రించువారి నిద్రాభంగము కాకుండుట కొరకు, నెమ్మదిగా వచ్చేవారు.

15. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, జన సమూహముతో వెళ్ళు నపుడు, అందరి కన్నా వెనుక ఉండే వారు. ఎవరైనా ఎదురైనచో, తమరే ముందుగా వారికి సలామ్ చేసేవారు.

16. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, అతిథులను మిక్కిలిగా గౌరవించేవారు. వారి బాగోగులను విచారించేవారు.

17. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ఏదైనా వంశమునకు చెందిన మర్యాదస్థులు వచ్చి నప్పుడు, వారితో మర్యాద పూర్వకముగా ప్రవర్తించే వారు.

18. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, అల్లాహు తఆలా యొక్క ఆరాధనలలో ఎక్కువ సమయము గడిపేవారు. తన సమయములో కొంత భాగము ఆరాధనల కొరకు, కొంత భాగము ఇంటివారి హక్కులు నెరవేర్చుట కొరకు, కొంత భాగము తన విశ్రాంతి కొరకు వినియోగించే వారు.

19. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ఇరుగు పొరుగు వారికి సహాయపడు చుండిరి. పెద్దలను గౌరవించు చుండిరి. పిల్లలపై వాత్సల్యము చూపు చుండిరి.

20. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ఇరుగు పొరుగు వారితో మంచిగా ప్రవర్తించు చుండిరి. వారికి ఇబ్బంది కలిగించేవారు కాదు.

21. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, బంధువులతో మంచిగా ప్రవర్తించు చుండిరి. బంధువులలో ఎవరైనను, చెడుగా ప్రవర్తించినను, వారితో మంచిగానే ప్రవర్తించేవారు. తన విషయమై, ఎవరితోను ప్రతీకారము తీర్చుకొనేవారు కాదు. తనకు ఇబ్బంది కలిగించిన వారి కొరకు, మంచిని కలిగించమని అల్లాహ్‌తో దుఆ చేయు చుండిరి. తనపై దౌర్జన్యము చేసిన వారిని క్షమించు చుండిరి.

22. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ప్రాపంచిక విషయాలలో అశక్తులైన వారి మంచి చెడులు విచారించు చుండిరి.

23. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, భార్యల మనస్సులను సంతోష పరచుట కొరకు వారితో పరిహాసమాడు చుండిరి. మరియు ఉల్లాస భరితమైన పలుకులు కూడ పలుకు చుండిరి.

24. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ఫజ్ర్ నమాజ్

తరువాత మసీదులో కూర్చొను చుండిరి.

25. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ముస్లిమ్ సోదరులతో సంతోష పూర్వకముగా కలిసేవారు. వారిని కూర్చోబెట్టుట కొరకు తన స్థలము నుండి కొద్దిగా ప్రక్కకు జరిగేవారు.

26. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, వాహనముపై, దాని యజమానిని ముందు కూర్చోబెట్టు చుండిరి. యజమాని యొక్క స్పష్టమైన అనుజ్ఞ లేనిదే తాను ముందు కూర్చొను వారు కాదు.

27. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ఎడమ వైపు దిండును ఆనుకొని కూర్చొను చుండిరి.

28. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, తుమ్ము వచ్చినప్పుడు, చేతిని లేక వస్త్రమును అడ్డముగా పెట్టేవారు. తక్కువ శబ్దము వచ్చేట్లు తుమ్మేవారు.

29. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, మిక్కిలి పరాక్రమశాలి, మిక్కిలి బలవంతులు, గొప్ప ధైర్య వంతులు. ఉన్నత ఆదర్శములు కలిగిన యుండిరి.

30. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, గొప్ప దాత. ఎవరిని ఉత్త చేతులతో వెనుకకు పంపేవారు కాదు.

31. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, సోమరి తనమును ఇష్టపడేవారు కాదు. కష్టపడి పనిచేసి జీవించు చుండిరి.

32. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ధనికుల తోను పేదల తోను, యజమాని తోను, సేవకుల తోను, వారువీరని యేమి, అందరి తోను సమానముగను, మర్యాదపూర్వకముగను ప్రవర్తించు చుండిరి.

33. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ఆహార పానీయములు సేవించుట లోను, వస్త్రములు ధరించుట లోను ఆధిక్యమును, గొప్పతనమును ప్రదర్శించక, సాదా తనమును అవలంభించు చుండిరి.

34. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, కష్టములలోను, పరీక్షా సమయముల లోను ఓర్పును వహించు చుండిరి.

35. మన ప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, ఇంటిలో చిన్న

పెద్ద పనులను స్వయముగా చేసుకొను చుండిరి.

36. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, పరిశుభ్రతను ఇష్టపడు చుండిరి, అపరిశుభ్రతను అసహ్యించుకొను చుండిరి.

(రసూలుల్లాహ్ సల్లల్లాహు ఆలైహి వ సల్లమ్ కీ సున్నతేం, స. 57) (దీనియాత్ 1యం స 27)

---

11. రసూలుల్లాహ్ సల్లల్లాహు ఆలైహి గారి వస్త్రధారణ

మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ప్రియమైన సహాబ రజియల్లాహు అన్‌హుమ్ గార్లు మన ప్రవక్త గారి వస్త్ర ధారణ గురించి తెలియ జేసి యున్నారు. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి యమను దేశపు పచ్చని దుప్పటి, మరియు కుర్తా (చొక్కా) ఎక్కువగా ఇష్టపడేవారు. (బుఖారీ,2/865, షమాయిల్ తిర్మిజీ,స.5) మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి కుర్తా కాలి చీలమండలముపై వరకు ఉండేది. (జమ్ఉల్‌వసాయిల్: 1/134) మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి కుర్తా యొక్క చేతులు, మణికట్టు వరకు, ఒక్కొక్కసారి వ్రేళ్ళ వరకు ఉండేవి. (జమ్ఉల్‌వసాయిల్: 1/134) మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి కుర్తా యొక్క మెడ ముందు భాగము (తెరపి) వక్షస్థలము వరకు ఉండేది. (బుఖారీ,2/861, ఫత్‌హుల్‌బారీ, 10/328) మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు కుర్తాకు బదులు చాదర్ కూడ ఉపయోగించు చుండిరి. (సీరతెహలబియ,6/480) మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు పాయిజామ కొనినట్టు హదీసు ద్వారా తెలియు చున్నది. (సీరతె హలబియ, 6/481) మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు పాయిజామ ధరించుట అనేక ఉల్లేఖనల ద్వారా తెలియు చున్నది. (జాదుల్‌మఆజ్, 1/134) మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు నాలుగు మూరల ఒక జానెడు వెడల్పు, రెండు మూరల ఒక జానెడు పొడవు గల లుంగీ కట్టు అలవాటు యుండెడిది. (మునావీ షరహెషమాయిల్: స.616) మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు పాయిజామ లేక లుంగీ సగము కాళ్ళ వరకు (మోకాళ్ళ క్రిందికి చీలమండలము పై వరకు) యుండెడిది. (షమాయిలె తిర్మిజీ,స.8) మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు సాధారణముగా తలపై నల్లని అమామాను కట్టు చుండిరి. దాని రెండు చివరలను రెండు భుజాల మధ్య వెనుక వైపు విడిచి ఉంచేవారు. (ముస్లిమ్, 1/440) అమామ యొక్క పొడవు మరియు వెడల్పుకు సంబంధించి నమ్మదగిన ఆధారమేదియు లభించ లేదు.

(ఖసాయిలెనబవీ, 27) మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెల్ల టోపీని ధరించు చుండిరి. (తబ్రానీ) అది మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తలకు అంటుకొని యుండెడిది. (సీరతె హలబియ, 6/481) సహాబాలు రజియల్లాహు అన్‌హుమ్ గార్లు టోపీ, పాయిజామ ధరించుట మరియు ఆమామ కట్టుట, బుఖారీ, ముస్లిమ్, తిర్మిజీ, ఇబ్నెఅబీషైబహ్ మొదలగు వాటి మూలముగా రుజువై యున్నది. టోపీ ప్రవక్తలు మరియు పుణ్యపురుషుల వస్త్రధారణలో నున్నదని ముహద్దిసె కబీర్ (హదీసులలో నిష్ణాతులు) అబూబక్ర్ ఇబ్నుల్ అరబీ రహ్మతుల్లాహి అలైహ్ గారు తెలియ పరచు చున్నారు. (ఫైజుత్ తఖ్‌దీర్ ,5/ 247) పచ్చని టోపీ, పచ్చని అమామ ధరించుట, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ద్వారా రుజువు లేదు. కాలిమడమల క్రిందికి **కుర్త, లుంగీ, పాజామ లేక వేరే వస్త్రములను వ్రేలాడదీయు వారు నరకము పాలగుదురని కారుణ్యమూర్తి అయిన** మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ **గారు హెచ్చరించి యున్నారు.** (బుఖారీ, 2/861)

ఈరోజులలో బిగువుగా యున్న, మరియు నడుము వరకే ధరించు చిన్న షర్టులు, టీ షర్టులు, శరీరమునకు అంటుకొని యుండు జీన్స్ ప్యాంట్లు, పొట్టి చేతులు గల చొక్కాలు, కోట్‌లు ధరించుట, ఇవి యన్నియు మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి వస్త్రధారణకు విరుద్ధముగా యున్నవని పై హదీసుల మూలముగా తెలియు చున్నది. ఇవి సిగ్గు, లజ్జకు బహుదూరమై మానమును భంగపరచు చున్నవి. ముస్లిమ్‌లు ఇటు వంటి దుస్తులను విడిచి పెట్ట వలెను.

---

12. రసూలుల్లాహ్ (స)గారి సున్నత్‌లు (సాంప్రదాయములు)

12.1. దుఆ మరియు సున్నత్

అల్లాహ్‌ను వేడుకొనుటను 'దుఆ' అందురు. మరియు మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ **గారి ఆచారమును 'సున్నత్' అందురు.** అల్లాహ్ తన గ్రంథమైన ఖుర్‌అన్‌లో ఇట్లు ఆదేశించి యున్నాడు:

قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِىْ يُحْبِبْكُمُ اللّٰهُ وَيَغْفِرْ لَكُمْ

ذُنُوْبَكُمْ ط وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌO (آلِ عمران ٣١)

అర్థము: (ప్రియమైన ప్రవక్తా !) "మీరు నిజముగా అల్లాహ్‌ను ప్రేమించు చుండిన, (దానికి నిదర్శనముగా) మీరు నన్ను అనుసరించండి. (నాకు విధేయతను చూపండి) అప్పుడు అల్లాహ్ కూడ మిమ్ములను ప్రేమించును, మీ పాపములను క్షమించును, అల్లాహు తఆలా మిక్కిలి క్షమించువాడు మరియు మిక్కిలి దయామయుడు." అని పలుకుము (ఆలె ఇమ్రాన్) **"అల్లాహ్ చెంత దుఆ కన్నా మిక్కిలి ఇష్టమైన వస్తువు గానీ కార్యము గానీ ఇంకొకటి లేదు"** అని మన ప్రవక్త ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరి. (తిర్మిజీ)

"అన్నింటి కంటే శ్రేష్ఠమైన గ్రంథము కితాబుల్లాహ్ (పవిత్రమైన ఖుర్ఆన్) మరియ అన్నింటి కన్నా శ్రేష్ఠమైన ఆచరణ పద్ధతి **ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్** గారి ఆచరణా పద్ధతి" అని మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరి. (ముస్లిమ్) మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు మనకు జీవతమును గడుపు విధానమును తెలిపి యున్నారు. మరియు ప్రతి విషయములోను మనకు మార్గదర్శనము చేసి యున్నారు. కావున వాటిని నేర్చుకొని, అమలు పరుచుట శ్రేయస్కరమై యున్నది. దీనిచే మనకు ఇహ పర లోక సాఫల్యము కలుగును. **అల్లాహు తఆలా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిని అనుసరించుటను, విధేయత కలిగియుండుటను, తనను అనుసరించినట్లు, తనకు వినయ విధేయతను కలిగి యుండునట్లు తెలిపి యున్నాడు.** కాబట్టి అల్లాహు తఆలా యొక్క ఆజ్ఞలను అమలు పరుచుట, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి సున్నత్‌లను అనుసరించియే చేయ వలసి యున్నది. సున్నత్‌లను అమలు చేయుటచే జీవితములో తేజస్సు, మరియు సౌభాగ్యము (బరకత్) లభించును. అల్లాహు తఆలా సంతోషించును. దీని మూలముగా ప్రళయ దినాన మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి సిఫారసు లభించును. మరియు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి శుభప్రదమైన చేతుల నుండి "జామె కౌసర్" లభించును. (దీనియాత్, 1 యమ్, స.37)

కాబట్టి ప్రతి ముస్లిమ్, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి జీవితము ను, వారి సున్నత్‌లను తెలుసుకో వలెను. ఏయే సందర్భాలలో మన ప్రవక్త సల్లల్లాహు

అలైహి వ సల్లమ్ గారు ఏయే ఆచరణలను ఆచరించిరి? మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ఆచరణా విధానము ఏమిటి? ఏయే సందర్భాలలో మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఏయే దుఆలను చదివిరి? వీటి నన్నింటిని తెలుసుకో వలెను. మరియు వాటిని అమలు పరుచ వలెను. సున్నత్‌ను అనుసరించుట చేత నాలుగు లాభములు కలవు. **01.** రిజ్‌ఖ్ (భత్యము) లో బరకత్ (సౌభాగ్యము) లభించును. **02.** ఇస్లామ్ ధర్మముపై స్థిరముగా యుందురు. **03.** ఇతరుల మనసులపై ఆధిపత్యము (రోబ్) కలుగును. **04.** మనవారి మనస్సులలో ప్రేమ అంకురించును. (నూరాని హిదాయాత్, స.25)

ప్రతిరోజు ఆచరించే ప్రతి కార్యములోను మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు నేర్పిన దుఆల ద్వారా అల్లాహు తఆలాను వేడుకొని మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి సున్నత్‌ల ప్రకారము నడచు కొనుటచే, ప్రాపంచిక కార్యములు కూడ పుణ్య ఫలమును పొందుటకు సాధన మగు చున్నవి. ప్రాపంచిక కార్యములతో బాటు పరలోక సాఫల్యము కూడ కలుగు చున్నది. ఇప్పుడు ఇచ్చట మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి సున్నత్‌లను పేర్కొను చున్నాము. వాటిని నేర్చుకొని, నిత్య జీవితములో అమలు పరచే సద్బుద్ధిని ప్రసాదించ వలెననియు, వాటి పుణ్య ఫలముల ద్వారా ఇహ పర లోక సాఫల్యమును కలిగించ వలెననియు అల్లాహు తఆలాను ప్రార్థించు చున్నాను.

12.2. నిద్రించు సమయ మందలి సున్నత్‌లు

01 ఇషా నమాజ్ తరువాత త్వరగా నిద్రపోయే ప్రయత్నము చేయ వలెను. మిక్కిలి అవసరమున్న తప్ప ప్రాపంచిక విషయములు మాట్లాడ రాదు. (బుఖారీ)

02 నిద్రించుటకు ముందు వస్త్రములు మార్చుకో వలెను. (జాదుల్‌మఆద్)

03 వుజూ తో పాటు నిద్రించ వలెను. (బుఖారీ)

04 మూడు పర్యాయములు పడకను దులిపి నిద్ర పోవలెను. (బుఖారీ)

05 మూడు సార్లు సుర్మా పెట్టుకొని నిద్రపో వలెను. (షమాయిలె తిర్మిజీ)

06 ఇస్తిగ్‌ఫార్ చదివి నిద్రపో వలెను. (కన్‌జుల్ ఉమ్మాల్)

07 "తస్‌బీహె ఫాతిమ" అనగా సుబ్‌హానల్లాహ్ 33 సార్లు, అల్‌హందు లిల్లాహ్

33 సార్లు, అల్లాహు అక్బర్ 34 సార్లు చదివి నిద్రపో వలెను. (బుఖారీ)

08 మూడు ఖుల్ సూరాలు, అనగా "ఖుల్‌హువల్లాహు అహద్", "ఖుల్ అఊజు బిరబ్బిల్ ఫలఖ్", మరియు "ఖుల్ అఊజు బిరబ్బిన్నాస్", చదివి, చేతులపై ఊది, చేతులను శరీర మంతయు త్రిప్పుకో వలెను. (తిర్మిజీ)

09 కాబతుల్లాహ్‌కు అభిముఖమై, కుడి వైపుకు తిరిగి పండుకో వలెను. కుడి చేతిని గడ్డము క్రింద ఉంచి నిద్రపోవలెను. (బుఖారీ)

10 బోర్ల అనగా కడుపు క్రింది వైపుకు ఉంచి నిద్రపోరాదు. (ఇబ్నె మాజ)

11 కలిమయె షరీఫ్ చదివి నిద్రపోవలెను.

12 ముల్క్ సూరహ్ మరియు అలిఫ్ లామ్ మీమ్ సజ్‌ద సూరహ్ చదివి నిద్ర పోవలెను.

13 పడకపై పరుండి ఈ **దుఆ** చదువ వలెను : **బిస్మిక రబ్బీ వజఅ్‌తు జమ్‌బీ వబిక అర్‌ఫవుహూ ఇన్ అమ్‌సక్త నఫ్సీ ఫగ్‌ఫిర్‌లహా వ ఇన్ అర్‌సల్తహా ఫహ్‌ఫజ్‌హా బిమా తహ్‌ఫజు బిహీ ఇబాదక స్వాలిహీన్.** (బుఖారీ)

(ఓ అల్లాహ్! నేను నీ శుభప్రదమైన నామముతో పడకపై పరుండు చున్నాను. మరల లేచు చున్నాను. ఒకవేళ నీవు నా ప్రాణమును ఆపుకొనినచో (చావు వచ్చినచో) దానిపై కనికరము చూపుము. ఒకవేళ నీవు దానిని వదలి వేసినచో (జీవముతో మేల్కొలిపినచో) నీవు నీ పుణ్య పురుషుల రక్షణ చేయు విధముగా దీని రక్షణ కూడ చేయుము)

14 తరువాత ఈ **దుఆ** చదువ వలెను: **"అల్లాహుమ్మ బిస్మిక అమూతు వ అహ్‌యా'** (బుఖారీ, ముస్లిమ్) (ఓ అల్లాహ్! నేను నీ పేరుతోనే చనిపోవు చున్నాను, మరియు బ్రతుకు చున్నాను.)

15 నిద్రించక పూర్వము మూడు పర్యాయములు ఈ **ఇస్తిగ్‌ఫార్** కూడ చదువ వలెను : **అస్తగ్‌ఫిరుల్లాహల్లజీ లాఇలాహ ఇల్లాహువల్ హయ్యుల్ ఖయ్యూము వఅతూబు ఇలైహ్.** (తిర్మిజీ)

16 ఒకవేళ నిద్ర రానిచో ఈ దుఆను చదువ వలెను: **"అఊజు బి కలిమాతిల్లాహి త్తామ్మాతి మిన్ గజబిహీ వ ఇఖాబిహీ వ షర్రి ఇబాదిహీ వ మిన్ హమజాతి ష్షయాతీని వ అంయ్యహ్‌జురూన్".**

17 చెడు కల వచ్చినచో ఈ దుఆను చదివి ఎడమ వైపు థూథూ అని పలుక

(వెళ్ళగొట్ట) వలెను. **"అవూజుబిల్లాహి మినష్షైత్వాని వ షర్రి హాజిహిర్రూయా"**

(దీనియాత్, 1 యమ్, స. 41) (రసూలుల్లాహ్ స.అ.స కీ సున్నతేఁ, స. 47.)

12.3. నిద్ర నుండి మేల్కొను సమయపు సున్నత్‌లు

01 నిద్ర నుండి లేచిన వెంటనే రెండు చేతులను ముఖముపై త్రిప్పుకో వలెను, కండ్లను రుద్దుకో వలెను. (ముస్లిం)

02 మరల మూడు పర్యాయములు **"అల్‌హమ్‌దు లిల్లాహ్"** అని పలుక వలెను.

03 మరియు **"లాఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్"** అని చదువ వలెను.

04 నిద్ర నుండి మేల్కొను నప్పుడు చదివే దుఆను చదువ వలెను. **దుఆ: "అల్‌హమ్‌దు లిల్లాహిల్లజీ అహ్‌యానా బఅ్‌ద మాఅమాతనా వ ఇలైహిన్నుష్వూర్".** (బుఖారీ, ముస్లిమ్)

05 ఎప్పుడు నిద్ర నుండి మేల్కొనినను మిస్వాక్ చేయ వలెను.

06 నీటి పాత్రలో చేయి పెట్టక పూర్వమే, రెండు ముంజేతులను శుభ్రముగా కడుగుకో వలెను. (దీనియాత్, 1 యమ్, స. 41) (రసూలుల్లాహ్ స.అ.స కీసున్నతేఁ,స.47)

12.4. మరుగు దొడ్డికి వెళ్ళు సమయపు సున్నత్‌లు

01 తల కప్పుకొని వెళ్ళ వలెను. (తబఖాతె ఇబ్నెసఅ్‌ద్)

02 చెప్పులు తొడిగి వెళ్ళ వలెను. (తబఖాతె ఇబ్నెసఅ్‌ద్)

03 దుఆ చదివిన తరువాత లోనికి వెళ్ళ వలెను. **దుఆ: బిస్మిల్లాహి, అల్లాహుమ్మ ఇన్నీ అవూజుబిక మినల్‌ఖుబుసి వల్‌ఖబాఇస్.** (బుఖారి)

04 ఉంగరము లేదా వేరే ఏదైనా వస్తువుపై ఖుర్‌ఆన్ సూక్తులు, లేక ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి పేరు మొదలగునవి యుండి బయటికి కనపడు చుండినచో, వాటిని తీసివేసి మరుగు దొడ్డి లోనికి వెళ్ళ వలెను.

05 ముందు ఎడమ కాలును లోపలికి పెట్ట వలెను. (ఇబ్నెమాజ)

06 వీలైనంత క్రిందికి వంగిన తరువాత దుస్తులను తొలగించుట మంచిది.

07 కాబ వైపుకు అభిముఖమై కూర్చొన రాదు. అట్లే వీపు కూడ కాబా వైపుకు ఉండ రాదు. (అబూదావుద్)

08 మాట్లాడ రాదు. (అబూదావుద్)

09 నిలబడి మూత్రము పోయ రాదు. (తిర్మిజీ)

10 ఎడమ చేతితో ఇస్తిన్జా (శుభ్ర పరచుట) చేయ వలెను. (బుఖారీ)

11 ఇస్తిన్జా తరువాత చేతిని మట్టి లేక సబ్బుతో బాగుగా కడుగుకొన వలెను. (అబూదావుద్)

12 ముందు కుడికాలు పెట్టి మరుగు దొడ్డి నుండి బయటకు రావలెను. (నసయి)

13 బయటకు వచ్చిన తరువాత దుఆ చదువ వలెను. (తిర్మిజి) **దుఆ : "గుఫ్రానక" అల్‌హమ్‌దు లిల్లాహిల్లజీ అజ్‌హబ అన్నిల్ అజా వ ఆఫానీ.** (మిష్కాత్)

14 మూత్రపు తుంపరలు పైన పడకుండ జాగ్రత్త వహించక పోవుటయే సామాన్యముగా సమాధి శిక్షకు కారణమై యున్నది. కావున వాటి నుండి జాగ్రత్త వహించ వలెను. (తిర్మిజీ)

15 మరుగు దొడ్లు లేనిచోట, ఇతరులు చూడకుండా యుండు చాటు గల ప్రదేశములలో అవసరమును తీర్చుకో వలెను. (సుననె అబూదావుద్)

16 మూత్రపు తుంపరలు ఎగిరి పైన పడకుండ ఉండుటకును, మరియు మూత్రము ఇంకి పోయేందుకు వీలుగా యుండుటకును, మూత్ర విసర్జన కొరకు మెత్తని ప్రదేశమును ఎన్నుకో వలెను. (తిర్మిజీ)

17 మూత్రవిసర్జన తరువాత మట్టిపెళ్ళలచే శుభ్రపరచ దలచినచో, గోడ మొదలగు వాటి చాటున చేయ వలెను. (బిహిష్తీ గౌహర్) (దీనియాత్,1 యమ్,స.40, ర స.కీ సున్నతేం,స.10)

12.5. మసీదుకు వెళ్ళు సమయపు సున్నత్‌లు

01 సున్నత్ ప్రకారము ఇంటి యందే వుజూ చేయ వలెను.

02 సున్నత్ నమాజ్‌లు ఇంటి యందే చదివి వెళ్ళ వలెను. వీలుకానిచో, మస్‌జిద్ లో చదువుకో వచ్చును.

03 మస్‌జిద్ లేక ఎచ్చటికైనా వెళ్ళు సమయాన ఇంటి నుండి బయటకు వచ్చిన తరువాత ఈ దుఆ చదువ వలెను: **దుఆ: బిస్మిల్లాహి తవక్కల్‌తు అలల్లాహి లాహౌల వ లాఖువ్వత ఇల్లా బిల్లాహ్.**

04 మస్‌జిద్‌కు నెమ్మదిగా వెళ్ళాలి. పరుగెత్తి వెళ్ళరాదు.

(రసూలుల్లాహ్ స.అ.స కీ సున్నతేం, స. 11.)

12.6. అజాన్ యొక్క సున్నత్‌లు

01 వుజూ కలిగి యుండి అజాన్ పలకాలి. (సుననె కుబ్రా)

02 నిలబడి అజాన్ పలకాలి.

03 ఖిబ్లా అభిముఖమై అజాన్ పలకాలి.

04 ఎత్తు ప్రదేశములో నిలబడి అజాన్ పలకాలి. (అత్తల్ఖీసుల్ హబీర్)

05 రెండు చెవులలో వ్రేళ్ళు పెట్టుకొని అజాన్ పలకాలి. (ఇబ్నె మాజ)

06 అజాన్ గట్టిగా పలకాలి.

07 ఆగి ఆగి అజాన్ పలకాలి. (తిర్మిజీ)

08 **'హయ్యి అలస్సలాహ్'** పలుకు నప్పుడు కుడి వైపుకు, **'హయ్యి అలల్ ఫలాహ్'** పలుకు నప్పుడు ఎడమ వైపుకు ముఖము త్రిప్పు వలెను. (సుననె కుబ్రా) కానీ వక్షము, పాదములు ఖిబ్ల వైపుకే యుండ వలెను.

09 ముఅజ్జిన్ అజాన్ పలుకు నప్పుడు, ఖుర్ఆన్ పారాయణము, జిక్ర్ మరియు తస్బీహ్ ఆపివేసి అజాన్‌కు బదులు పలుక వలెను..

10 అజాన్‌కు బదులుగా ముఅజ్జిన్ పలుకులనే పలుక వలెను. (బుఖారీ)

11 **'హయ్యి అలస్సలాహ్'** మరియు **'హయ్యి అలల్ ఫలాహ్'** కొరకు జవాబు పలుకు నప్పుడు **'లాహవ్‌ల వ లా ఖువ్వత ఇల్లా బిల్లాహ్'** అని పలుక వలెను. (ముస్లిమ్)

12 ఉదయపు అజాన్‌లో **"అస్సలాతు ఖైరు మ్మినన్నౌమ్"** కు బదులుగా **"సదఖ్‌త వ బరర్‌త"** పలుక వలెను. (అల్అస్‌రారుల్ మర్ఫూఅ)

13 అజాన్ పూర్తయిన తరువాత దరూద్ చదువ వలెను.

14 దరూద్ తరువాత అజాన్ యొక్క దుఆ చదువ వలెను.

15 అజాన్ తరువాత నమాజ్ చదువు వరకు మసీదు నుండి బయటకు రాకూడదు. (ముసన్నఫ్ ఇబ్నె అబ్దుర్రజ్జాఖ్) (దీనియాత్ 1యం, స.97, రసూలుల్లాహ్ స.అ.స కీ సున్నతేఁ, స.36)

12.7. ఇఖామత్ యొక్క సున్నత్‌లు

01 ఇమామ్ గారు వచ్చుట చూసి, ఇఖామత్ చెప్పుట ప్రారంభించాలి.

02 ఒక చోట నిలబడి, ఇఖామత్ పలుక వలెను.

03 ఇఖామత్ పలుకులను తొందర తొందరగా పలుక వలెను. (తిర్మిజీ)

04 ఇఖామత్ యొక్క జవాబు కూడ అజాన్ వలెనే పలకాలి. కానీ 'ఖద్‌ఖామతిస్సలాహ్' యొక్క జవాబు **'అఖామహల్లాహు వ అదామహా'** అని పలుక వలెను. (సుననెకుబ్రా)

05 ఇఖామత్ విన్న వెంటనే జమాఅత్ యొక్క పంక్తిలో చేరిపో వలెను. (ముసన్నఫ్ ఇబ్నె అబ్దుర్రజ్జాఖ్) (దీనియాత్ 1యం, స.97,రసూలుల్లాహ్ స.అ.స.కీ సున్నతేఁ, స. 36)

12.8. మసీదులో ప్రవేశించు సమయపు సున్నత్‌లు

01 ముందు ఎడమ కాలి చెప్పు తీయ వలెను, తరువాత కుడికాలి చెప్పు తీయ వలెను. (బుఖారీ)

02 ముందుగా కుడికాలు మసీదులో పెట్ట వలయును. (బుఖారీ)

03 తరువాత బిస్మిల్లాహ్ చదువ వలెను. (ఇబ్నెమాజ)

04 అటు పిమ్మట దరూదె షరీఫ్ చదువ వలెను. (తిర్మిజీ)

05 మసీదు లోనికి ప్రవేశించే దుఆ చదువ వలెను. (తిర్మిజీ)

పై మూడు దుఆలు కలిపి ఈ విధముగా చదువ వలెను.: **" బిస్మిల్లాహి వస్సలాతు వ స్సలాము అలా రసూలిల్లాహ్, అల్లాహుమ్మఫ్‌తహ్‌లీ అబ్‌వాబ రహ్మతిక్".**

06 ఇత్‌తికాఫ్ యొక్క సంకల్పము చేయ వలెను. (షరహె ముస్లిమ్ నవవీ) **సంకల్పము: బిస్మిల్లాహి దఖల్‌తు వ అలైహి తవక్కల్‌తు వ నవైతు సున్నతల్ ఇత్‌తికాఫ్.** (దీనియాత్ క్యు,స. 5).

12.9. మసీదు నుండి బయటకు వచ్చు సమయపు సున్నత్‌లు

01 ముందుగా ఎడమ కాలు మసీదులో నుండి బయట పెట్ట వలయును. (బుఖారీ)

02 బిస్మిల్లాహ్ చదువ వలెను. (ఇబ్నెమాజ)

03 దరూదె షరీఫ్ చదువ వలెను. (తిర్మిజీ)

04 మసీదు నుండి బయటకు వచ్చే దుఆ చదువ వలెను. (ముస్లిమ్) ఈ మూడు దుఆలను కలిపి ఈ విధముగా చదువ వలెను: **బిస్మిల్లాహి వస్సలాతు వస్సలాము అలా రసూలిల్లాహ్. అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుక మిన్ ఫజ్‌లిక్.**

05 ముందుగా కుడి చెప్పు తొడుగ వలెను. తరువాత ఎడమ చెప్పు తొడుగ వలెను. (బుఖారీ) (దీనియాత్ క్యు, 1 యం, స.42)

12.10. జుముఅ యొక్క సున్నత్‌లు

01 ఇతర రోజుల కన్నా జుముఅ రోజు కొంచెము ముందుగా నిద్ర మేల్కొన

వలెను.

02 గుస్ల్ చేయ వలెను. (బుఖారీ)

03 పరిశుభ్రమైన దుస్తులు ధరించ వలెను. (బుఖారీ)

04 మసీదుకు తొందరగా వెళ్ళే ప్రయత్నము చేయ వలెను. (బుఖారీ)

05 మసీదుకు నడచి వెళ్ళ వలెను. (బుఖారీ)

06 ఇమామ్ గారి సమీపములో కూర్చొనుటకు ప్రయత్నిచ వలెను.

07 పంక్తులు నిండి యున్నచో, ముసల్లీలను దాటుకొని వెళ్ళుటకు ప్రయత్నించ రాదు. ఎక్కడ చోటు దొరికిన, అక్కడే కూర్చొన వలెను. మనుష్యులపై నుండి దాటి వెళ్ళరాదు. మనుష్యులపై నుండి దాటి వెళ్ళువారిని, నరకము యొక్క వంతెనగా చేయుదురని హదీసులలో హెచ్చరిక వచ్చియున్నది. అంతేగాక ఇందులో నాలుగు పాప కార్యములు కలవు. **01. ముస్లిమ్‌లకు ఇబ్బంది, బాధ కలిగించుట, 02. ముస్లిమ్‌లను నీచముగా భావించుట, 03. గర్వము, 04. ప్రదర్శన,** నేను గొప్ప నమాజ్ చదువు వాడిని, మొదటి పంక్తిలో నమాజ్ చదివే వాడిని అనే ప్రదర్శన కూడ ఇందు కలదు. ఇవి యన్నియు గొప్ప దోషములై యున్నవి. కాబట్టి వీటి నుండి దూరముగా నుండ వలెను. (ఆదాబుల్ మఆషరత్/65)

08 తన దుస్తులతో లేక వెంట్రుకలతో ఆడుకో రాదు.

09 ఖుత్బాను ధ్యానముతో విన వలెను.

పై 9 కార్యములను శుక్రవారము నాడు ఆచరించిన, ఒక సంవత్సరము ఉపవాసము లుండిన పుణ్యఫలము, ఒక సంవత్సరపు నమాజ్ యొక్క పుణ్యఫలము, ప్రతి అడుగుకు లభించును. *(ర.స.కీ సున్నతేఁ,స.48)*

10 నూనె మరియు సువాసనలు పూసు కొనుట. (బుఖారీ)

11 కహ్ఫ్ సూరహ్ పారాయణము చేయుట. (దారిమి)

12 దరూదె షరీఫ్‌ను అధికముగా పఠించుట. (అబూదావుద్)

13 మిస్వాక్ చేయుట. (బుఖారీ)

శుక్రవారము రోజు కహ్ఫ్ సూరహ్‌ను చదువు వారి కొరకు అల్లాహు తఆలా యొక్క సింహాసనమైన అర్ష్ క్రింద ఆకాశమంతటి పెద్ద దివ్య జ్యోతి (నూర్) ఏర్పడును. ఇది ప్రళయ దినపు చీకటి యందు వారికి పనికి వచ్చును.

అంతేకాక గడచిన శుక్రవారము నుండి ఈ శుక్రవారము వరకు చేసిన చిన్న చిన్న పాపము లన్నియు క్షమించ బడును. (ఇబ్నెమాజ)

శుక్రవారము రోజు అధికముగా దరూద్ చదువ వలెను. శుక్రవారము రోజు అస్ర్ నమాజ్ తరువాత తన చోటు నుండి లేచుటకు పూర్వము 80 పర్యాయములు ఈ దరూద్ చదువ వలెను: **" అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిని న్నబియ్యిల్ ఉమ్మియ్యి వ అలా ఆలిహీ వ సల్లిమ్ తస్లీమా "** అట్లు చదివిన వాని **80 సంవత్సరముల పాపములు క్షమించ బడును. అతనికి 80 సంవత్సరముల ఆరాధన యొక్క పుణ్య ఫలము లిఖింప బడును.** దరూదె షరీఫ్ దుఆలు అంగీకరింప బడుటకు సాధనమై యున్నది. (దీనియాత్ క్య, 1యమ్, స.100)

12.11. ఇంటిలోనికి ప్రవేశించు సున్నత్‌లు

01 అల్లాహ్ యొక్క జిక్ర్ చేయుచు ప్రవేశించ వలెను. (ముస్లిం)

02 ఇంటి లోనికి ప్రవేశించు దుఆ చదువ వలెను. (అబూదావుద్) **దుఆ: అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక ఖైరల్ మవ్‌లజి వ ఖైరల్ మఖ్‌రజి బిస్మిల్లాహి వలజ్‌నా వ బిస్మిల్లాహి ఖరజ్‌నా వ అలల్లాహి రబ్బినా తవక్కల్నా.** (మిష్కాత్, అబూదావూద్)

03 ఇంటిలోని వారికి తెలిసే విధముగా తలుపు కొట్టి గానీ లేక శబ్దము చేసి గానీ లోనికి ప్రవేశించ వలెను. (నసయీ)

04 ఇంటి లోనికి ముందు కుడి కాలు పెట్ట వలెను. (బైహఖీ)

05 ఇంటి వారికి సలామ్ చేయ వలెను. (అబూదావుద్) (దీనియాత్ 2బి స 22)

12.12. ఇంటి నుండి బయటకు వెళ్ళు సున్నత్‌లు

01 ఇంటి వారికి సలామ్ చేసి బయటకు వెళ్ళ వలెను. (బైహఖీ)

02 ముందుగా ఎడమ కాలు ఇంటిలో నుండి బయట పెట్ట వలెను. (బైహఖీ)

03 ఇంటి నుండి బయలు దేరు దుఆ చదువ వలెను. (అబూదావుద్) **దుఆ: బిస్మిల్లాహి తవక్కల్‌తు అలల్లాహి లాహవ్‌ల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్.** (తిర్మిజీ)

12.13. భుజించు సమయపు కొన్ని సున్నత్‌లు

01 దస్తర్ ఖాన్‌ను పరచ వలయును. (బుఖారీ)

02 రెండు చేతులను మణికట్టు వరకు కడగాలి, కానీ తుడువ రాదు. (తిర్మిజీ)

03 భుజించుటకు ముందు **"బిస్మిల్లాహ్"** చదువ వలయును (బుఖారీ) లేక

బిస్మిల్లాహి వ అలా బర్కతిల్లాహ్ చదువ వలయును. (ముస్తద్రక్)

04 సున్నత్ ప్రకారము ఒక కాలు పరచి, ఇంకొక కాలుపై కూర్చొన (యేక్ జానోఁ) వలయును లేదా రెండు కాళ్ళు నిలబెట్టి కూర్చొన (దో జానోఁ) వలయును. (జాదుల్ మఆద్)

05 కుడి చేతితో భుజించ వలయును. గట్టి కారణము లేనిదే ఎటువంటి పరిస్థితులలోను ఎడమ చేతితో భుజించ రాదు. (బుఖారీ)

06 తమ ముందు నుండి భుజించ వలయును. అనేక విధములైన పదార్థము లున్నచో, ఇష్టమొచ్చినవి, తిన వచ్చును. ఇతరులు చేయి సాచినచో, మన చేతిని వెనకకు తీసుకో వలెను.

07 ప్రారంభములో బిస్మిల్లాహ్ చదువుట మరచి పోయినచో ఈ దుఆ చదువ వలయును: **బిస్మిల్లాహి అవ్వలహూ వ ఆఖిరహూ.**

08 మూడు వ్రేళ్ళతో తిన వలయును. (ముస్లిం) ఒకవేళ అవసరమైనచో, ఐదు వ్రేళ్ళు ఉపయోగించ వచ్చును.

09 ముద్ద పడిపోయినచో, తీసుకొని భుజించ వలయును. (తిర్మిజీ)

10 భోజనములో లోపము నెంచరాదు. ఇష్టమైతే తిన వలెను, లేనిచో వదలి వేయ వలయును.

11 గిన్నె, పళ్ళెము, వ్రేళ్ళను బాగుగా శుభ్రపరుచ వలయును. అన్నపు చిన్న చిన్న భాగములు కూడ మిగుల కుండ భుజించ వలయును.

12 ఆనుకొని భుజించ రాదు. గర్వమును ప్రదర్శించే విధముగా కూడ భుజించ రాదు. (తిర్మిజీ)

13 మిక్కిలి వేడి భోజనము కూడ భుజించ రాదు. (ముస్లిమ్)

14 భుజించిన తరువాత దుఆ చదువ వలెను: దుఆ: **అల్‌హమ్‌దు లిల్లాహిల్లజీ అత్‌అమనా వ సఖానా వజఅలనా మినల్ ముస్లిమీన్.** (తిర్మిజీ)

15 ముందు దస్తర్ ఖాన్ తీయ వలెను. తరువాత మనము లెగ వలయును. దస్తర్ ఖాన్ తీయు దుఆ చదువ వలెను. దుఆ: **అల్‌హమ్‌దు లిల్లాహి హమ్‌దన్ కసీరన్ తయ్యిబన్ ముబారకన్ ఫీహి గైర మక్‌ఫియ్యిన్ వలా మువద్దయిన్ వలాముస్తగ్‌నన్ అన్‌హు రబ్బనా** (బుఖారీ, తిర్మిజీ)

16 చేయి కడుగ వలయును.

17 పుక్కిలించ వలయును.

18 బజారులలో, అయోగ్యమైన, అసభ్యకరమైన ప్రదేశములలో భుజించ రాదు.

(దీనియాత్ క్యు, 1యం. స.38, రసూలుల్లాహ్ స.అ.స కీ సున్నతేం, స. 23)

12.14. నీరు మొదలగునవి త్రాగు సమయపు కొన్ని సున్నత్‌లు

01 పాత్రను కుడి చేతితో పట్టుకో వలెను. (ముస్లిం)

02 నీరు కూర్చొని త్రాగ వలెను. (తిర్మిజీ)

03 చూచి త్రాగ వలెను. (అబూదావుద్)

04 ప్రారంభములో బిస్మిల్లాహ్ చదువ వలెను (బుఖారీ)

05 మూడు శ్వాసలలో త్రాగ వలెను. (బుఖారీ) శ్వాస విడుచు నప్పుడు, పాత్రను నోటి నుండి విడిగా యుంచ వలెను.

06 చివరిలో **'అల్‌హమ్‌దు లిల్లాహ్'** అని పలుక వలెను. (తిర్మిజీ)

07 పాత్ర విరిగిన వైపు నుండి త్రాగ రాదు.

08 నీరు త్రాగిన తరువాత ఈ దుఆ చదువుట కూడ సాంప్రదాయమై యున్నది: **అల్‌హమ్‌దు లిల్లాహిల్లజీ సఖానా అజ్‌బన్ ఫురాతన్ బిరహ్మతిహీ మాఅన్ వలమ్ యజ్‌అల్‌హు బిజునూబనా మిల్‌హన్ ఉజాజా.** (రూహుల్ మఆనీ)

09 నీరు త్రాగి ఇతరులకు ఇవ్వదలచినచో, ముందు కుడి వైపు వారికి ఇవ్వ వలయును. ఇదే విధముగా మిగిలిన వారికి కూడ ఇచ్చి పూర్తి చేయ వలెను. ఇట్లే టీ, షర్బత్ మొదలగునవి కూడ ఇవ్వ వలయును.

10 వజూ చేసిన తరువాత మిగిలిన నీరు నిలబడి త్రాగ వలయును. ఇందులో వ్యాధి కొరకు స్వస్థత కలదు. (దీనియాత్ క్యు,1యం,స.39, రసూలుల్లాహ్ స.అ.స. కీ సున్నతేం, స.27)

12.15. దుస్తులు ధరించు సమయపు సున్నత్‌లు

01 సాధారణముగా తెలుపు రంగు దుస్తులను ధరించ వలయును. (అబూదావుద్)

02 చొక్కా మొదలగు వాటి యందు ముందుగా కుడి చేతిని తొడగ వలెను. తరువాత ఎడమ చేతిని తొడగ వలెను. ఇదే విధముగా పైజామా మొదలగు వానిలో ముందు కుడి కాలును, తరువాత ఎడమ కాలును తొడగ వలెను. (తిర్మిజీ)

03 పైజామా, షల్వార్, లుంగీ మొదలగునవి కాలి మడమల పైకి యుండ

వలయును. (బుఖారీ)

04 దుస్తులు ధరించు దుఆ చదువ వలెను. (అబూదావుద్) **దుఆ: అల్‌హమ్‌దు లిల్లాహిల్లజీ కసానీ హాజా వ రజఖనీహి మిన్ గైరి హౌలిమ్మిన్నీ వ లాఖువ్వహ్.** (అబూదావుద్, హిస్నె హసీన్, పుర్‌నూర్ దుఆయేఁ/36) (నా శక్తి సామర్థ్యములకు అతీతముగా నాకు ఈ దుస్తులు తొడిగిన అల్లాహు తఆలా కొరకే సమస్త స్తోత్రములున్నవి.)

05 టోపీ ధరించి దానిపై అమామా (తలగుడ్డ) కట్ట వలెను. (అబూదావుద్)

06 అమామా యొక్క షమ్లా (తలగుడ్డ యొక్క జార విడిచిన కొన) ఒక మూరెడు లేదా దానికన్నా ఎక్కువగా యుండ వలయును. (అబూదావుద్)

07 దుస్తులు తీయు నపుడు "బిస్మిల్లాహ్" పలుక వలయును. (ఇబ్నెమాజ)

08 దుస్తులు తీయు నపుడు, ఎడమ చేతి వైపు నుండి తీయుట ప్రారంభించ వలెను. ముందు ఎడమ చేయి తరువాత కుడిచేయి తీయ వలెను. ఇదే విధముగా ముందు ఎడమ కాలు, తరువాత కుడి కాలు తీయ వలయును. (అబూదావుద్)

09 చెప్పులు, బూట్లలో, ముందు కుడికాలు తొడుగ వలయును, తరువాత ఎడమ కాలు తొడుగ వలయును. (బుఖారీ)

10 చెప్పులు తీయు నప్పుడు, ముందుగా ఎడమ కాలి చెప్పు తీయ వలెను, తరువాత కుడి కాలి చెప్పు తీయ వలయును. (బుఖారి)

11 క్రొత్త చెప్పులు తొడిగి ఈ దుఆ చదువ వవలయును: **"అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుక మిన్ ఖైరిహీ వ ఖైరి మాహువ లహూ వ అవూజుబిక మిన్ షర్రిహీ వ షర్రి మాహువ లహూ".** (దీనియాత్1యం,స.45, రసూలుల్లాహ్ స.అ.స. కీ సున్నతేఁ, స.30)

12.16. ప్రయాణ సమయపు సున్నత్‌లు

01 శుక్రవారమున, జుముఅ నమాజ్ కు ముందు ప్రయాణము చేయరాదు. (బుఖారీ)

02 ప్రయాణము ప్రారంభించక పూర్వము రెండు లేక నాలుగు రకాతుల నఫిల్ నమాజ్ చేయ వలయును. (మజ్మఉజ్జవాయిద్)

03 ప్రయాణములో ఆహార సామగ్రిని కలిగి యుండ వలెను. (బుఖారీ)

04 ప్రయాణములో వెళ్ళువారితో, దుఆ చేయమని కోర వలెను.

05 వాహనముపై ముందు కుడికాలు ఉంచ వలెను. (అబూదావుద్)

06 వాహనముపై కూర్చొని **"బిస్మిల్లాహ్"** అని పలుక వలెను. (అబూదావుద్)

07 వాహనముపై బాగుగా కూర్చొన్న తరువాత మూడు పర్యాయములు, **"అల్‌హమ్‌దులిల్లాహ్"** మరల మూడు పర్యాయములు **"అల్లాహు అక్బర్"** అని పలుక వలెను. (తిర్మిజీ)

08 వాహనపు దుఆ చదువ వలెను. (ముస్లిం) దుఆ: **సుబ్‌హానల్లజీ సఖ్ఖరలనా హాజా వమా కున్నా లహూ ముఖ్రినీన వ ఇన్నా ఇలా రబ్బినా లమున్‌ఖలిబూన్.** (ముస్లిం) (ఈ వాహనమును మా అధీనములో చేసిన అల్లాహ్, పరిశుద్ధుడు. అట్లు చేయనిచో, ఈ వాహనమును మేము మా స్వాధీనములో యుంచగల వారము కాము. నిస్సందేహముగా మనము మన పాలకుడైన అల్లాహ్ చెంతకు తిరిగి వెళ్ళవలసి యున్నది.)

09 ప్రయాణములో పైకి ఎక్కునప్పుడు **"అల్లాహు అక్బర్"** అని పలుక వలెను. (అబూదావుద్)

10 ప్రయాణములో క్రిందికి దిగునప్పుడు **"సుబ్‌హానల్లాహ్"** అని పలుక వలెను. (అబూదావుద్)

11 మనము వెళ్ళ వలసిన పట్టణము లేక గ్రామమును దూరము నుండి చూచి నప్పుడు ఈ దుఆను మూడు సార్లు చదువవలెను: **అల్లాహుమ్మ బారిక్ లనా ఫీహా** – (ఓ అల్లాహ్! ఈ పట్టణము నందు బరకత్ (సౌభాగ్యమును) కల్గింపుము)

12 మనము వెళ్ళవలసిన పట్టణము లేక గ్రామమును లోనికి ప్రవేశించు నపుడు ఈ దుఆ చదువ వలెను: **అల్లాహు మ్మర్‌జుఖ్‌నా జనాహా వ హబ్బిబ్‌నా ఇలా అహ్‌లిహా వ హబ్బిబ్ స్వాలిహీ అహ్‌లిహా ఇలైనా** (ఓ అల్లాహ్! ఈ పట్టణపు ఫలములను మాకు ప్రసాదించుము, ఈ పట్టణ వాసులు మమ్ములను గౌరవించు నట్లు చేయుము, ఈ పట్టణపు పుణ్యపురుషుల ప్రేమానురాగములను మాకు కలిగించుము.)

13 తిరుగు ప్రయాణపు సమాచారము ఇంటివారికి ముందుగా తెలియ జేయ వలెను. (అబూదావుద్)

14 తిరుగు ప్రయాణము తరువాత ముసాఫహ (చేతులు కలుపుకొనుట) మరియు ముఆనఖ (ఆలింగనము) చేయ వలెను. (అబూదావుద్)

15 ప్రయాణము నుండి తిరిగి వచ్చిన తరువాత ముందు మసీదుకు వెళ్ళి, రెండు రకాత్‌లు నమాజ్ చదివి, తరువాత ఇంటికి వెళ్ళ వలయును.

16 ప్రయాణము నుండి తిరిగి వచ్చిన తరువాత ఈ దుఆ చదువ వలయును – **ఆయిబూన తాయిబూన ఆబిదూన లి రబ్బినా హామిదూన్** (మనము ప్రయాణము నుండి తిరుగి వచ్చు వారము, తౌబ చేయు వారము, అల్లాహ్ యొక్క దాస్యత్వము చేయు వారము, మన పోషకుడగు అల్లాహ్ యొక్క స్తోత్రము చేయు వారము) (దీనియాత్ 2యం, స.5, రసూలుల్లాహ్ స.అ.స కె సున్నతేం, స.39)

12.17. నికాహ్ సమయపు సున్నత్‌లు

01 సాదాగా, ఎక్కువ హంగామా లేకుండా యుండునది, అలంకరణలు, డెకరేషన్లు లేనిది, జహేజ్ మొదలగు సామానుల గొడవలు లేని నికాహ్ సాంప్రదాయకమైన నికాహ్.

02 నికాహ్ కొరకు గుణవంతురాలైన యువతిని వెదకుట, వర్తమానము పంపుట, నిశ్చితార్థము చేయుట సాంప్రదాయమై యున్నది.

03 శుక్రవారపు రోజు మసీదులో లేక షవ్వాల్ నెలలో నికాహ్ చేయుట సాంప్రదాయమై యున్నది.

04 నికాహ్‌ను గూర్చి అందరికి తెలియ జేయుట మరియు నికాహ్ తరువాత ఎండి ఖర్జూరపు పండ్లు పంచిపెట్టుట సాంప్రదాయమై యున్నది.

05 శక్తి కొలది మహర్ నిర్ణయించుట సాంప్రదాయమై యున్నది.

06 నికాహ్ అయిన మొదటి రాత్రి ఏకాంతములో భార్యను కలిసి నపుడు, భార్య తలపై వెంట్రుకలను పట్టుకొని, ఈ దుఆ చదువ వలెను: **అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుక ఖైరహా వ ఖైర మాఫీహా వ అవూజుబిక మిన్ షర్రిహా వ షర్రి మా పీహా.**

07 భార్యతో సంభోగము చేయ దలచినప్పుడు ఈ దుఆ చదువ వలయును, లేనిచో షైతాన్ యొక్క బీజము కూడ భర్త యొక్క బీజముతో కలిసి లోపలికి ప్రవేశించును. దాని వలన షైతాన్ యొక్క అలవాట్లు సంతానమునకు కలుగును. దుఆ: **బిస్మిల్లాహి అల్లాహుమ్మ జన్నిబ్‌నష్షైతాన వ జన్నిబిష్షైతాన మా రజఖ్‌తనా.** (నేను అల్లాహ్ యొక్క శుభ నామముతో ఈ పని చేయు చున్నాను. ఓ అల్లాహ్! మమ్ములను షైతాన్ నుండి రక్షించుము, మరియు

నీవు మాకు ప్రసాదించు సంతానమును కూడ షైతాన్ నుండి రక్షించుము) – ఈ దుఆను చదువుటచే, కలుగు సంతానమును షైతాన్ ఎన్నడు నష్టమును కలిగించ జాలడు. (రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లంకీసున్నతే,స.41)

12.18. వ్యాధి, వైద్యము & రోగిని పరామర్శించు సమయపు సున్నత్‌లు

01 వ్యాధి కలిగిన వైద్యము చేయించుట మరియు మందులు వాడుట సాంప్రదాయమై యున్నది. వైద్యము చేయించు చుండ వలెను మరియు స్వస్థత కలిగించు వాడు అల్లాహ్ అను నమ్మకమును కలిగి యుండ వలెను.

02 కలోంజీ మరియు తేనెతో వైద్యము చేయించుట సాంప్రదాయమై యున్నది. ఈ రెండు వస్తువులలో అల్లాహు తఆలా స్వస్థతను ఉంచి యున్నాడని మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ గారు తెలిపి యున్నారు.

03 వైద్యముతో బాటు పత్యముండ వలెను.

04 రోగిని పరామర్శించుటకు వెళ్ళుట సాంప్రదాయమై యున్నది.

05 రోగిని పరామర్శించి వెంటనే వెనుకకు మరలుట సాంప్రదాయమై యున్నది. ఎక్కువ సేపు అచ్చట యుండిన, రోగికి ఇబ్బంది, దుఃఖము కలుగ వచ్చును, ఇంటి వారికి ఇబ్బంది కలుగ వచ్చును.

06 రోగికి అన్ని విధాల నిమ్మళము, ఓదార్పు కలిగించు పలుకులు పలుకుట సాంప్రదాయమై యున్నది. ఉదా: "ఇన్షా అల్లాహ్, మీరు తొందరగా ఆరోగ్యవంతు లగుదురు, అల్లాహు తఆలా గొప్ప శక్తి సామర్థ్యములు గలవాడు" మొదలగునవి. భయమును కలిగించు పలుకులు అతనితో పలుక రాదు.

07 రాత్రి పూట కూడ రోగిని పరామర్శించుటకు వెళ్ళ వచ్చును. అట్లు చేయరాదనుట తప్పుడు అభిప్రాయము. ఇట్లే రోగిని గూర్చి సమాచారము లభించిన, తరువాత మనసు కోరినప్పుడు పరామర్శించుటకు వెళ్ళ వచ్చును. మూడు రోజుల తరువాత పరామర్శించుటకు వెళ్ళవలయు ననుట కూడ తప్పుడు అభిప్రాయమై యున్నది.

08 రోగిని పరామర్శించి నపుడు అతనితో ఇట్లు పలుక వలెను: **లా బాస తహూరున్ ఇన్షా అల్లాహ్**. మరల అతని స్వస్థత కొరకు ఏడు పర్యాయములు ఈ దుఆ చదువ వలెను: **అస్అలుల్లాహల్అజీమ రబ్బల్ అర్షిల్అజీమి**

అయ్యష్ఫియక్. "ఏడు పర్యాయములు ఈ దుఆ చదువుటచే రోగికి స్వస్థత చేకూరును. అతని మరణము సంభవించిన, అది వేరే విషయము" అని మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారు తెలిపి యున్నారు. (రసూలుల్లాహ్ స.అ.స. కీ సున్నతేం, స.34)

12.19. మరణము మరియు దాని తరువాతి సున్నత్‌లు

01 **మరణ సమయము ఆసన్నమైనదని తెలిసినచో,** అచ్చట ఉన్నవారు, అతని ముఖము కాబతుల్లాహ్ వైపుకు ఉండేట్లుగా త్రిప్ప వలెను. (ముస్తదరక్ హాకిమ్)

02 **తన మరణము ఆసన్నమైనదని తెలిసినచో,** ఈ దుఆ చదువ వలెను: **అల్లాహుమ్మగ్ఫిర్లీ వర్‌హమ్‌నీ వ అల్‌హిఖ్‌నీ బిర్రఫీఖిల్ అత్‌లా** (ఓ అల్లాహ్! నన్ను క్షమించుము, నాపై కనికరము చూపుము, నన్ను పైనున్న మిత్రుల వద్దకు చేర్చుము) (బుఖారీ, ముస్లిం)

03 **ప్రాణము పోవుచున్నట్లు తెలిసినచో,** ఈ దుఆను చదువ వలెను: **అల్లాహుమ్మ అఇన్నీ అలా గమరాతిల్ మౌతి వ సకరాతిల్ మౌత్** (తిర్మిజీ) (ఓఅల్లాహ్! మరణ సమయపు కాఠిన్యము నందు నాకు సహాయ పడుము)

04 **మరణము సంభవించినచో,** సంబంధీకులు ఈ దుఆను చదువ వలెను: **ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహుమ్మ అజిర్నీ ఫీ ముసీబతీ వఖ్‌లుఫ్‌లీ ఖైరమ్మిన్‌హా** (ముస్లిం) (నిస్సందేహముగా మనము అల్లాహ్ కొరకే యున్నాము. మనము అల్లాహ్ వైపే మరల వలసి యున్నది. ఓ అల్లాహ్! నా ఆపద యందు పుణ్యఫలమును ప్రసాదించుము, దీనికి బదులుగా దీనికన్నా మంచి ప్రతి ఫలమును ప్రసాదించుము.)

05 ప్రాణము పోయిన తరువాత, మయ్యత్ యొక్క కండ్లు మూయ వలెను.

06 మయ్యత్‌ను బల్లపై ఉంచుట కొరకు ఎత్తునప్పుడు, మరియు జనాజ ఎత్తునప్పుడు **"బిస్మిల్లాహ్"** అని పలుక వలెను. (ఇబ్నెఅబీషైబ)

07 మయ్యత్‌ను తొందరగా పూడ్చి పెట్టుట, సాంప్రదాయమై యున్నది. (సుననె అబూదావుద్)

08 మయ్యత్‌ను **సమాధి యందు ఉంచిన,** ఈ దుఆ చదువ వలెను: **బిస్మిల్లాహి వ అలామిల్లతి రసూలిల్లాహ్** సల్లల్లాహు అలైహివసల్లమ్ (బిహిష్తీ జేవర్)

09 మయ్యత్‌ను కుడి ప్రక్కకు త్రిప్పి, వక్షస్థలము పూర్తిగా కాబతుల్లాహ్‌కు

అభిముఖముగా యుండు నట్లు, వీపు సమాధి యొక్క గోడకు ఆనించి పెట్ట వలెను. ఈ రోజులలో ముఖము మాత్రము కాబ వైపుకు త్రిప్పి వెల్లకిలా పరుండ బెట్టు చున్నారు. వక్ష స్థలము పూర్తిగా ఆకాశము వైపుకు యుంటున్నది. ఇది మన సాంప్రదాయమునకు పూర్తిగా భిన్నమై యున్నది.

10 మయ్యత్ యొక్క బంధువులకు భోజనము ఇచ్చుట సాంప్రదాయమై యున్నది. ఇది పేరు ప్రతిష్టల కొరకు గానీ లేక ప్రదర్శనా భావముతో గానీ చేయుట తగదు. కలిగి యున్న దానిని ఇవ్వ వలెను. (జామిత్ తిర్మిజీ, ఇబ్నెమాజ)

11 సమాధిని ఎక్కువ ఎత్తుగా కూడ చేయరాదు. సమాధిని ఇటుక మొదలగు వాటితో గట్టిగా కూడ కట్ట రాదు. (మదారిజున్ నబువ్వ)

12 సమాధి పై నీరు చల్లుట సాంప్రదాయమై యున్నది. (దుర్రెముఖ్తార్, షామీ)

13 హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు మయ్యత్‌ను పూడ్చిపెట్టిన తరువాత తాను కూడ ఇస్తిగ్‌ఫార్ చదివే వారు, ఇతరులను కూడ మీ సోదరుని కొరకు ఇస్తిగ్‌ఫార్ మరియు మున్‌కర్ నకిర్‌ల ప్రశ్నలకు సమాధాన మిచ్చు సమయాన స్థిరముగా యుండునట్లు దుఆ చేయమని పలుకు చుండిరి.
(అబూదావుద్, హాకిమ్, బైహఖీ) (రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కీ సున్నతేఁ, స. 43)

12.20. వెంట్రుకల సున్నత్‌లు

01. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ గారి తలవెంట్రుకల పొడవు చెవుల మధ్య వరకు, ఇంకొక కథనము (రివాయత్) ప్రకారము, చెవుల వరకు, ఇంకొక కథనము (రివాయత్) ప్రకారము చెవుల చివరి వరకు (లౌ వరకు) ఉండినట్లు తెలియు చున్నది. ఇంతేగాక భుజముల వరకు, భుజముల సమీపము వరకు యుండినట్లు కూడ కొన్ని కథనముల ద్వార తెలియు చున్నది. (షమాయిలె తిర్మిజీ)

02. వెంట్రుక లన్నియు గొరిగించ వలెను లేదా అన్నియు ఉంచ వలెను, కొన్ని గొరిగించి కొన్ని యుంచుట తగదు.

03. గడ్డమును పెంచ వలెను, మీసములను తగ్గించ వలెను. గడ్డమును ఒక పిడికిలి కన్నా తక్కువ యుండునట్లు కత్తిరించుట మరియ గొరిగించుట నిషేధించబడి యున్నది.

04. స్త్రీ తన తల వెంట్రులను కత్తిరించుట పాప కార్యము. అల్లాహ్ యొక్క

కోపమునకు కారకురాలగును. భర్త కోరినను, అట్లు చేయరాదు. ఇతరుల కొరకు అల్లాహ్ యొక్క అవిధేయత తగదు. ఇదే విధముగా పురుషులు గడ్డము గొరిగించు కొనుట కూడ నిషిద్ధమై యున్నది.

05. మెడపైని వెంట్రుకలు గొరిగించుట మక్రూ అయియున్నది. నుదుటి భాగమున అడ్డముగా గొరిగించుట తగదు. గొరిగించిన తలపై కొన్ని వెంట్రుకలు ఉంచుట, నసారా (క్రిస్టియన్స్) ను అనుసరించుట తగదు.

06. మీసములను మిక్కిలి చిన్నవిగా యుంచుట సాంప్రదాయమై యున్నది.

07. నాభి క్రింది వెంట్రుకలు, చంకలలోని వెంట్రుకలు, ముక్కులోని వెంట్రుకలు తీయించ వలెను. 40 రోజుల తరువాత గూడ తీయనిచో, పాపము కలుగును.

08. తల స్నానము చేయుట, నూనె పూయుట, దువ్వుట సాంప్రదాయమై యున్నది. మధ్యలో ఒకటి అర విడిచి పెట్ట వలెను.

09. నూనె పూయ దలచిన, ఎడమ చేతి అరచేయి యందు నూనె తీసుకొని, మొదట కనుబొమలకు, తరువాత కండ్లపై తరువాత తలపై నూనె పూయ వలయును.

10. నుదుటి వైపు నుండి నూనె పూయుటకు ప్రారంభించ వలయును.

11. దువ్వుట, కుడి వైపు నుండి ప్రారంభించ వలయును.

12. తల దువ్వు సమయమున, లేక మరెప్పుడైనను, అద్దమును చూచినచో ఈ దుఆ చదువ వలెను: **అల్లాహుమ్మ! అన్త హస్సన్త ఖల్ఖీ, ఫహస్సిన్ ఖుల్ఖీ.** (రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకీ సున్నతేఁ, స.30)

12.21. గోళ్ళు కత్తిరించు సున్నత్‌లు

01. మొదట కుడి చేతి చూపుడు వ్రేలి నుండి చిటికిన వ్రేలి వరకు, తరువాత ఎడమ చేతి చిటికిన వ్రేలి నుండి బొటన వ్రేలి వరకు, అటు తరువాత, కుడి చేతి బొటన వ్రేలి గోళ్ళను కత్తిరించ వలయును..

02. మరియు కుడి కాలి చిటికిన వ్రేలితో ప్రారంభించి బొటన వ్రేలి వరకు, తరువాత ఎడమ కాలి బొటన వ్రేలితో ప్రారంభించి, చిటికిన వ్రేలి వరకు వరుసగా కత్తిరించ వలయును.. (రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కీసున్నతేఁ, స.32)

12.22. ఎక్కునప్పుడు దిగు నప్పడు పాటించ వలసిన సున్నత్‌లు

01. ఎత్తు ప్రదేశములను ఎక్కు నప్పుడు, ముందు కుడి కాలు పెట్టి **"అల్లాహు**

అక్బర్" అని పలుక వలయును. ఒకటి లేక రెండు మెట్లు మసీదువి గానీ ఇంటివి గానీ అయినను సరే ఈ సున్నత్ ను అనుసరించి పుణ్యఫలమును పొంద వలెను.

02. క్రిందికి దిగు నప్పుడు ముందు ఎడమ కాలు పెట్టి, **"సుబ్‌హానల్లాహ్"** అని పలుక వలెను. మామూలు పల్లము ఉన్నను ఈ సున్నత్ ను అనుసరించి పుణ్యఫలమును పొంద వలెను. (రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి కీ సున్నతేం/52)

12.23. మూడు ముఖ్యమైన సున్నత్‌లు

మూడు సున్నత్‌లను అనుసరించిన యెడల, మిగిలిన సున్నత్‌లను అనుసరించుట సులభ మగును. ఇది స్వానుభవమై యున్నది.

01. అధికముగా సలామ్ చేయుట. ప్రతి ముస్లిమ్‌కు, తెలిసిన వారైనను, తెలియని వారైనను, సలామ్ చేయ వలయును. ప్రతి కలయికలోను సలామ్ చేయ వలయును. ఎదుటి వ్యక్తి కన్నా ముందు మనమే సలామ్ చేయ వలయును.

02 ప్రతి శ్రేష్ఠమైన పనిని కుడి వైపు నుండి ప్రారంభించ వలయును. అధమమైన పనిని ఎడమ వైపు నుండి ప్రారంభించ వలయును.

03 అల్లాహ్ ధ్యానమును (జిక్ర్) అధికముగా చేయ వలయును. పైకి ఎక్కునప్పుడు **" అల్లాహు అక్బర్",** క్రిందికి దిగు నప్పుడు **"సుబ్‌హానల్లాహ్",** సమప్రాంతమున **"లాఇలాహ ఇల్లల్లాహ్"** చదువు చుండుట శ్రేష్ఠమై యున్నది. (దీనియాత్, క్యు)

12.24. ముసాఫహ యొక్క నియమములు

01 ముసాఫహ (ఒకరితో ఒకరు చేతులు కలుపు కొనుట) సమయమున అల్లాహ్ యొక్క ఔన్నత్యమును కొనియాడ వలయును. యోగ క్షేమములు విచారించి నప్పుడు "అల్‌హందు లిల్లాహ్" అని పలుక వలయును. (అబూదావుద్)

02 ముసాఫహ చేయు నప్పుడు దుఆ చేయ వలయును. దుఆ: **యగ్‌ఫిరుల్లాహు లనా వ లకుమ్** (అల్లాహ్ మన పాపములను క్షమించుగాక) (అబూదావుద్)

03 ముందు సలామ్ చేయ వలయును. తరువాత ముసాఫహ చేయ వలయును. (తిర్మిజీ)

04 ముసాఫహ మనమే ముందుగా చేయ వలయును. (మజ్మవుజ్జవాయిద్)

05 ఎవరినైనా సాగనంపేటప్పుడు (వీడ్కోలు పలుకుట) ముసాఫహ చేయ

వలయును. (తిర్మిజీ)

06 ముసాఫహా నుండి చేతిని ముందుగా మనము తీసుకో రాదు. (తిర్మిజీ) (దీనియాత్ 5 బిజి, స.4)

12.25. దుఆ చేయు నప్పటి సున్నత్‌లు

01 దుఆ చేయునప్పుడు రెండు చేతులను పైకి ఎత్త వలయును.

02 దుఆ చేయునప్పుడు రెండు చేతులను వక్షస్థలమునకు ఎదురుగా యుంచ వలయును.

03 దుఆలో ముందు అల్లాహ్ యొక్క గొప్ప తనమును పొగడ వలెను. తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ కొరకు దరూద్ పంప వలెను, తరువాత దుఆ చేయ వలెను.

04 దుఆలో ఇహ పర లోకాల సౌఖ్య సంపదను వేడుకో వలెను.

05 దుఆ తప్పక అంగీకరింప బడునను విశ్వాసముతో చేయ వలెను.

06 ఇహలోక జీవితపు బాధల మూలముగా మరణము కొరకు దుఆ చేయరాదు.

07 మన చిన్న పిల్లలతో దుఆ చేయించ వలయును.

08 ఇతరులను దుఆ చేయమని కోర వలెను.

09 దుఆ అంగీకరింప బడినప్పుడు ఈ దుఆను చదువ వలెను: **అల్‌హమ్‌దు లిల్లాహిల్లజీ బిఇజ్జతిహీ వ జలాలిహీ తతిమ్ము స్సాలిహాత్.** (సమస్త స్తోత్రములు అల్లాహుతఆలా కొరకే యున్నవి. అతని గౌరవ మర్యాదలు మరియు మహత్వము మూలముగా సమస్త మంచి కార్యములు పూర్తియగు చున్నవి.)

10 దుఆ చేసిన తరువాత 'ఆమీన్' అని పలుక వలెను.

11 దుఆ తరువాత రెండు చేతులను ముఖముపై త్రిప్పుకొన వలెను.

12 దుఆ యొక్క అంగీకార సూచనలు కానరానిచో, 'నా దుఆ అంగీకరింప బడదు' అని పలుక రాదు. (దీనియాత్ 2యం,స.07)

12.26. సలామ్ చేయు నియమములు

01 తెలిసిన వ్యక్తి అయినను, తెలియని వ్యక్తి అయినను ముస్లిమ్ అయిన ప్రతి వ్యక్తికి సలామ్ చేయ వలయును. (బుఖారీ)

02 మనమే ముందు సలామ్ చేయ వలయును. (ముస్నదె అహ్మద్)

03 మజ్లిస్ (సమావేశము) లోనికి ప్రవేశించు నపుడు, సమావేశము నుండి బయటకు వెడలు నపుడు సలామ్ చేయ వలయును. (తిర్మిజీ)

04 ఇంటి లోనికి ప్రవేశించు నపుడు సలామ్ చేయ వలయును. (తిర్మిజీ)

05 పిల్లలకు సలామ్ చేయ వలయును. (అల్అదబుల్ ముఫ్రద్)

06 పిన్న వయస్కులు పెద్దవారికి సలామ్ చేయ వలయును. (అల్అదబుల్ ముఫ్రద్)

07 వాహనముపై ఉన్నవారు నడచి వెళ్ళువారికి సలామ్ చేయవలయును. (అల్అదబుల్ ముఫ్రద్)

08 చిన్న సమూహము (జమాఅత్) పెద్ద సమూహమునకు సలామ్ చేయ వలెను. (అల్అదబుల్ ముఫ్రద్)

09 ప్రజలు నిద్రించుచున్నచో మెల్లగా సలామ్ చేయ వలెను. (అల్అదబుల్ ముఫ్రద్)

10 **"అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతుహూ"**- అని పూర్తిగా సలామ్ చేయ వలెను. (అల్అజ్కార్)

11 పైదానికి జవాబుగా **"వ అలైకుముస్సలామ్ వ రహ్మతుల్లాహి వ బర్కాతుహూ"** అని పలుక వలెను. (అల్అజ్కార్)

12 ఇతరుల ద్వార సలామ్ తెలియ జేసినచో వారికి ఈ విధముగా సమాధానము ఇవ్వ వలెను: **అలైక వఅలైహి స్సలామ్.** (అబూదావుద్)

13 ఎవరైనా ముస్లిమ్ సోదరుని కలిసి నప్పుడు ముందు సలామ్ చేయ వలెను. తరువాత ముసాఫహ చేయ వలెను. (బుఖారీ) (దీనియాత్, 5 జిబి, స.16)

12.27. ఎంగిలి ఊయు నియమములు

01 కాబతుల్లాహ్ వైపు ముఖము త్రిప్పి ఊయ రాదు. (అబూదావుద్)

02 ప్రజలకు ఇబ్బంది కలుగు ప్రదేశములలో ఎంగిలి ఊయ రాదు. (బుఖారీ)

12.28. తుమ్ము, ఆవిలింత వచ్చినప్పటి నియమములు

01 తుమ్ము వచ్చినప్పుడు, చేతితో గానీ లేక వస్త్రముతో గానీ ముఖమును కప్పుకో వలెను. (తిర్మిజీ)

02 తుమ్ము యొక్క శబ్దమును తగ్గించుకో వలెను. (తిర్మిజీ)

03 తుమ్ము వచ్చిన **"అల్హమ్దు లిల్లాహ్"** అని పలుక వలెను. (బుఖారీ)

04 దీనిని వినిన వ్యక్తి **"యర్హముకల్లాహ్"** అని తుమ్మిన వాని కొరకు దుఆ

చేయ వలెను.

05 తుమ్మిన వ్యక్తి మరల ఈ దుఆ చదువ వలెను: **"యహ్‌దీకుముల్లాహు వ యుస్లీహు బాలకుమ్".** (బుఖారీ)

06 ఎవరికైనా జలుబు వల్ల మాటిమాటికి తుమ్ములు వచ్చినచో, ప్రతిసారి "యర్‌హముకల్లాహు" అన వలసిన పని లేదు..

07 వీలైనంత వరకు ఆవిలింతను ఆపుటకు ప్రయత్నించ వలెను. (బుఖారీ)

08 ఆవిలింత వచ్చు నప్పుడు, తన చేతిని నోటికి అడ్డముగా ఉంచ వలెను. (ముస్లిం)

09 ఆవిలించే సమయాన శబ్దము రాకుండ ప్రయత్నించ వలయును. (బుఖారీ) (దీనియాత్, 5 జిబి,స. 14)

హెచ్చరిక: **"తుమ్ము అల్లాహ్ వైపు నుండి యున్నది, ఆవిలింత షైతాన్ వైపు నుండి యున్నది"** అని మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. (బుఖారీ)

---

13. నూతన ఆచారములు (బిద్ అతేఁ)

మూల విశ్వాసములు(అఖాయిద్), కార్యకలాపములు(ఆమాల్), గుణములు, నీతులు (అఖ్‌లాఖ్), లావాదేవీలు, ఇచ్చిపుచ్చుకొనుట, (మత్‌మలాత్), మరియు పద్ధతులు, నడవడి (ఆదాత్) మొదలగు విషయములలో మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ **గారు తన జీవితములో ఆచరించిన పద్ధతిని సాంప్రదాయము (సున్నత్) అందురు. దానికి విరుద్ధమైన వాటిని 'బిద్‌అత్' అందురు.** మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ఆచరణా పద్ధతులు మనకు పవిత్రమైన ఖుర్‌ఆన్ గ్రంథము మూలముగను, నిజమైన హదీసుల మూలముగను తెలియు చున్నవి. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు మూడు తరాల వారిని శ్రేష్ఠమైన వారు (ఖైరుల్ ఖురూన్) అని తెలిపి యున్నారు. కాబట్టి ఈ మూడు తరాలలో ముస్లిమ్‌ల ఆచరణలు, మరియు వారి కార్యకలాపాలను ఎటువంటి ఆటంకము లేకుండ ఇస్లామ్ పరిధి లోనికి వచ్చు చున్నవి. అనగా మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, వారి అనుచర సహాబాలు, తాబియీన్ (సహాబాల అనుచరులు)

మరియు తబ్‌యె తాబియీన్ (సహాబాల అనుచరుల అనుచరుల) కాలములో ఏ యే కార్యములు ఆచరించ లేదో వాటిని మత ధర్మములని భావించి చేయుట బిద్‌అత్ అనబడును. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ ఔర్ సిరాతె ముస్తఖీమ్, స.79)

మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిని అనుసరించి నడచుకొను ఉలమాలు (ఉలమాయె అహ్‌లె సున్నత్) తెలిపిన బిద్‌అత్ కార్య కలాపములను (నూతనాచారములను) కొన్నింటిని ఇక్కడ ప్రస్తావించు చున్నాను. సున్నత్ ప్రకారము నడచుకొను ప్రతి ఒక్కరు వీటి నుండి దూరముగా యుండ వలయును. అట్లు కాక ఈ బిద్‌అత్ కార్యకలాపాలను ఆచరించువారు అహ్‌లె సున్నత్ (సున్నత్ ప్రకారము నడచుకొను వారు) అని కాదు అహ్‌లెబిద్‌అత్ (బిద్‌అత్ ప్రకారము నడచుకొను వారు) అనబడుదురు. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ ఔర్ సిరాతె ముస్తఖీమ్, స.172)

13.1. సమాధుల దర్శనము

సమాధులను కించ పరచరాదని మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. అనగా వాటిపై కూర్చొనుట, వాటిని దాటుట, అక్కడ మల మూత్రములు విసర్జించుట, వాటి ఆకారమును మార్చుట, మొదలగు కార్యములన్నియు ఇస్లామ్ ధర్మశాస్త్రములో నిషిద్ధమై యున్నవి. సమాధి ముస్లిమ్‌ల కొరకు, పరలోక మందలి ఒక విశ్రాంతి స్థావరము. దీనిని గౌరవించుట తప్పనిసరి అయి యున్నది. దీనిని అగౌరవ పరచుట ఎటువంటి పరిస్థితులలోను తగదు. సమ్మతింప బడదు. (రాహె సున్నత్, స.179)

సమాధులను దర్శించుట తగిన కార్యమై యున్నది. కానీ సమాధుల చెంతకు వెళ్ళుటకు ప్రత్యేక దినమును నిర్ణయించు కొనుట, బిద్‌అత్ అయి యున్నది. మన ధర్మశాస్త్రము సమాధుల చెంతకు వెళ్ళుట కొరకు ప్రత్యేక దినమేదియు నిర్ణయించ లేదు. ప్రత్యేక దినమును నిర్ణయించుట, మన పూర్వీకులైన పుణ్య పురుషు లలో కూడ లేకుండెను. కావున **సమాధులను దర్శించుట ధర్మసమ్మత కార్యమే అయినప్పటికి, దాని కొరకు ప్రత్యేక దినమును నిర్ణయించు కొనుట, బిద్‌అత్ అయి యున్నది.** (ఇఖ్తిలాఫె ఉమ్మత్ ఔర్ సిరాతె ముస్తఖీమ్, స.94)

సమాధులను దర్శించుట కొరకు, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్

సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తెలిపిన పద్ధతి ఏమనగా, "సమాధుల చెంతకు వెళ్ళి నప్పుడు, సమాధులలో నున్నవారికి సలామ్ చేయ వలెను. తరువాత వారి పాప క్షమాపణ కొరకు అల్లాహు తఆలాతో ప్రార్థించ వలెను. ఖుర్ఆన్ పారాయణము చేసి, దాని పుణ్యఫలమును వారికి చేరు నట్లు దుఆ చేయ వలెను. సమాధుల చెంత చేతులెత్తకుండ దుఆ చేయ వలెను. లేనిచో సమాధి వైపు వీపు యుండునట్లు, ఖిబ్లా కు అభిముఖమై దుఆ చేయ వలెను". (ఫతావా ఆలంగీరీ)

సమాధుల దర్శన ముఖ్య ఉద్దేశ్యము ఏమనగా, 01. మానవులు వాటిని చూచి బుద్ధి తెచ్చుకొని జాగ్రత్త పడ వలెను. మన మరణము, మన సమాధి స్థితిని తలంచుకో వలెను. పరలోకము కొరకు పుణ్య కార్యములు ఆచరించ వలెనని, చెడు నుండి దూరముగా యుండ వలెనని మన మనస్సును సంసిద్ధము చేయ వలెను. ఒప్పించ వలెను. **02.** మన బంధు మిత్రుల హక్కును కూడ నెరవేర్చ వలెను. పుణ్య కార్యములు ఆచరించి, దాని ఫలమును వారికి చెందు నట్లు అల్లాహు తఆలాతో దుఆ చేయ వలెను. వారి పాపములను క్షమించమని అల్లాహు తఆలాను ప్రార్థించ వలెను. అల్లాహు తఆలా యొక్క పుణ్య పురుషుల సమాధులను దర్శించి, వారి భాగ్య పరంపరల మూలముగా లాభమును పొంద వలెను. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ ఔర్ సిరాతె ముస్తఖీమ్, స.53)

13.2. సమాధులను నిర్మించుట, వాటిపై గుమ్మటము కట్టుట

హజ్రత్ జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనము ప్రకారము మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు సమాధులను నిర్మించుట, వాటిపై గుమ్మటములు (గోపురములు) నిర్మించుట, వాటిపై కూర్చొనుటను నిషేధించి యున్నారు. (మిష్కాత్) ఒక హదీసులో, **"సమాధులపై కూర్చొనకుము, వాటి వైపు నమాజ్ కూడ ఆచరించకుము"** అని యున్నది. ఇంకొక హదీసులో **"సమాధులను నిర్మించుటను, వాటిపై వ్రాయుటను, వాటిని దాటుటను మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు నిషేధించి యున్నారు."** సమాధులను నిర్మించుట చేతను, వాటిపై గుమ్మటములు నిర్మించుట చేతను వాటిని గౌరవించుట, పూజించుట జరుగును. వాటి మూలముగా ధర్మశాస్త్ర పరముగా ఏదైనా లాభముండినచో, మేలు కలుగునట్లుండినచో, మన ప్రవక్త

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, దానిని నిషేధించేవారు కాదు అని గ్రహించ వలయును. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ వ సిరాతె ముస్తఖీమ్, /53, రాహె సున్నత్/179)

సమాధుల చెంత ఉత్సవములు చేయుట, దీపారాధన చేయుట, సమాధులను నిర్మించుట, గుమ్మటములు నిర్మించుట, వాటిపై దుప్పట్లు పరచుట, పూలు వేయుట, వాటికి సజ్దా చేయుట, వాటి ప్రదక్షిణ చేయుట, వాటి ముందు నియ్యత్ చేసి నిలబడుట, వాటిని ముద్దుపెట్టు కొనుట, కండ్లు రుద్దు కొనుట, సమాధుల చెంత ముజావర్ (పూజారి) అయి యుండుట, వాటి చెంత నైవేద్యములు సమర్పించుట – ఇవి యన్నియు బిద్అత్ (నూతనాచారములు) అయి యున్నవి. సమాధులలో అజాన్ పలుకుట, ఆహారాదులు తీసుకొని వెళ్ళుట మొదలగున వన్నియు తగని పనులు. మన సున్నత్ ప్రకారము నడచుకొను హనఫీ పండితులు వీటన్నింటినీ తగని కార్యములని తెలిపి యున్నారు. (ఇ సు సి ముస్తఖీమ్/54,172)

13.3. సమాధుల ప్రదక్షిణ మరియు వాటికి సజ్ద చేయుట

కాబతుల్లాహ్‌కు తప్ప మరి యే ఇతర వాటిని గౌరవపూర్వకమైన ప్రదక్షిణ చేయుట తగదు. అల్లాహ్ కాక ఇతరులకు సజ్ద చేయుట మన ధర్మశాస్త్రము నందు నిషేధింపబడి యున్నది. సమాధులకు సజ్ద చేయుట, వాటిని ముద్దిడుట తగని కార్యము. ఔలియా అల్లాహ్ (వారిపై అల్లాహ్ కరుణించుగాక) ల సమాధుల చెంతకు వెళ్ళిన, నాలుగు మూరల (ఆరు అడుగుల) దూరములో నిలబడుట మర్యాద అని పండితులు తెలియ జేసి యున్నారు. అటువంటి సమయములో సమాధికి బోస (ముద్దు) ఎలా ఇవ్వ గలము? అది ఎలా సమ్మతమగును? ముద్దిడుటకు దగ్గరకు వెళ్ళవలసి యున్నది. అట్లు దగ్గరకు వెళ్ళుట, అమర్యాద అగును. కావును ఇది విడిచి పెట్ట వలెను. (40 బిద్అతేఁ, స.33)

13.4. ఉత్సవములు (ఉర్స్) చేయుట

అల్లాహు తఆలాను ప్రసన్నుని చేయుట (సంతోష పరచుట) కొరకు పుణ్య పురుషులను గూర్చి సదభిప్రాయము కలిగి యుండుట శ్రేష్ఠమైన కార్యమై యున్నది. వారి అడుగు జాడలలో నడచుట , సక్రమమైన మార్గములో వారిని అనుసరించుట పుణ్య సాధనమునకు మార్గమై యున్నది. వారు మరణించిన తరువాత, ధర్మశాస్త్రానుసారము పుణ్య కార్యములు ఆచరించి, వాటి పుణ్యమును

వారికి చెందునట్లు దుఆ చేయుట, వారి యొక్క దర్జాల (అంతస్థుల) యొక్క ఔన్నత్యము కొరకు దుఆ చేయుట ఇష్టమైన కార్యములు. ఏదైనా పుణ్యపురుషుల సమాధి దగ్గరగా యున్నచో, అక్కడకు వెళ్ళి, వారి కొరకు అల్లాహ్‌తో దుఆ చేయుట, సున్నత్ ప్రకారము (సాంప్రదాయానుసారము) వారికి సలామ్ చెప్పుట తగిన కార్యములు. (రాహెసున్నత్, స.170)

కానీ సమాధుల దర్శనము కొరకు రోజును నిర్ణయించు కొనుట, ఆ నిర్ణయించిన రోజున అందరు కలియుట, ముఖ్యముగా సంవత్సరములో రెండు రోజులు ఉర్స్ అని చెప్పి నిర్ణయించుట, మన ధర్మశాస్త్రములో ఎక్కడను కానరాదు. "మీరు నా సమాధిని పండుగ చేయకుము" అని మన ప్రవక్త హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. ఇంకొక హదీసులో **"మీరు పండుగల యందు సమావేశగునట్లు, సమాధుల దర్శనము కొరకు సమావేశము కాకండి"** మన ప్రవక్త హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. దేనినయితే మన ప్రవక్త హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు చేయరాదని చెప్పిరో, అదే ఉర్స్‌లలో జరుగు చున్నది.

పుణ్యపురుషుల సమాధుల చెంత ఉర్స్ చేయుట, వారి సమాధుల చెంత అందరు సమావేశ మగుట, ఖవాలీ ఏర్పాటు చేయుట, నాట్యకత్తెలను పిలుచుట, వివిధములైన ఆటపాటలను ఏర్పాటు చేయుట, నైవేద్యములు సమర్పించుట, దీపారాధన చేయుట, ఆ పుణ్య పురుషులను మ్రొక్కు కొనుట, వారిని ప్రార్థించుట, అచ్చట ముజావర్ (పూజారి) అయి కూర్చుండుట, అనవసరపు ఖర్చులు చేయుట, ఇవి యన్నియు బిద్‌అత్ (నూతన ధర్మములు) అయి యున్నవి. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ ఔర్ సిరాతె ముస్తఖీమ్, స.172)

13.5. ఖవాలీ

మేళము, తబ్లా, సారంగీ, హార్మోనియమ్ – వీటిని వినుట, వినిపించుట నిషిద్ధమై యున్నది. ఇవి నిషిద్ధమన్న విషయము అనేక హదీసులలో కలదు. ఇవి వాడబడే ఖవాలీ, ఉర్స్‌లు మొదలగునవి కూడ నిషిద్ధమై యున్నవి. ఈ సమావేశములకు హాజరగు వారందరు పాపు లగుదురు. వారందరి పాపము ఖవాలీ, ఉర్స్ చేయు వారికి కలుగును. వీరందరి పాపము, వీటిని చేయించు

వారికి కలుగును. కావున వీటి దగ్గరకు కూడ వెళ్ళరాదు. వీటికి బహుదూరముగా యుండ వలెను. (40 బిద్‌అతేc, స.37)

13.6. కఫన్ (మృతుని దుస్తుల) పై వ్రాయుట

మయ్యత్ (శవమున) కు గుస్ల్ ఇచ్చిన తరువాత సున్నత్ ప్రకారము దానికి కఫన్ తొడుగుట హదీసుల మూలముగా ఋజువై యున్నది. ఏదైన శుభప్రదమైన (తబర్రుక్) వస్త్రముంచుట, లేక ఎవరైనా పుణ్య పురుషుల నుండి ఏదైన వస్త్రము, లేక వస్తువు తీసుకొని తన కఫన్ కొరకు ఉంచు కొనుట కూడ హదీసుల ద్వారా సమ్మతమైనదిగ తెలియు చున్నది.

వేలకొలది మంది మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి జీవిత కాలములో మరణించిరి. వారిని కూడ పూడ్చిపెట్టిరి. ఇట్లే సహాబా రజియల్లాహు అన్‌హుమ్ లు మరియు తాబియీన్ (సహాబాల అనుచరులు) మరియు తబ్ యె తాబియీన్ (తాబియీన్‌ల అనుచరులు) ల కాలములో కూడ జరిగినది. వారు శవములకు కఫన్ కూడ తొడుగు చుండిరి. వారికి వ్రాయుట కూడ తెలియును. వారు కలిమయె తయ్యిబ మన కన్నా బాగుగా ఎరింగి యుండిరి. వారు సమాధి, మరియు పరలోకవు నిజ స్థితి కూడ ఎరింగి యుండిరి. వారిలో దయా దాక్షిణ్యాలు కూడ పరిపూర్ణమై యుండినవి. పరలోక చింతన కూడ కలిగి యుండిరి. కానీ వారు కఫన్ మొదలగు వాటిలో ఏమియు వ్రాయలేదు. అట్లు చేయుటకు అనుజ్ఞ కూడ ఇవ్వలేదు. ఏ పనిని మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు చేయలేదో, ఆయన గారి సహాబాలు చేయలేదో, అటుతరువాతి కాలములోని తాబియీన్ మరియు తబ్‌యెతాబియీన్ చేయలేదో, అటువంటి పనిని చేయుట బిద్‌అత్ అయి యున్నది. అది చేయుట నిషేధింపబడి యున్నది. ఇటు వంటి కార్యములకు దూరముగా యుండ వలెను. (రాహె సున్నత్, స.245)

13.7. పుణ్యము కార్యముల ఫలమును ఇతరులకు పంపుట (ఈసాలె సవాబ్)

ఈసాలె సవాబ్ అనునది నిజమై యున్నది. ఇది బ్రతికిన వారి కొరకు, మరియు మరణించిన వారి కొరకు కూడ చేయ వచ్చును. (షామీ). శారీరకముగా గానీ లేక ధన సంబంధమైన గానీ ఆరాధనలను, పుణ్య కార్యములను ఆచరించి

వాటి పుణ్య ఫలములను మరణించిన వారికి ప్రసాదించ మని అల్లాహు తఆలాను వేడుకొనుట ధర్మ సమ్మత మనియు, తగిన కార్య మనియు ఇస్లామీయ పండితు లందరు ఏకగ్రీవముగా అంగీకరించి యున్నారు. (రాహె సున్నత్ స.248).

ఈసాలె సవాబ్ యొక్క నిజ స్వరూపము: ఏదైనా పుణ్య కార్యము ఆచరించి, అది అల్లాహు తఆలా అంగీకరించగా లభించు పుణ్య ఫలమును ఫలానా సజీవమైన లేక మృతి చెందిన వ్యక్తికి చెంద వలెనను సంకల్పము చేయుట యే ఈసాలె సవాబ్. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ వ సిరాతె ముస్తఖీమ్, స.163)

మన ధర్మశాస్త్రము హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్, గారికి, పుణ్య పురుషులకు, సామాన్య మానవులకు పుణ్యమును పంపుటకు ప్రత్యేకమైన రోజును నిర్ణయించ లేదు. దీని కొరకు షబెబరాత్ రోజున చేయాలి, లేక రబీఉస్సాని యొక్క 11 వ తేదీన చేయాలి అని తేదీల నిర్ణయమేదియు లేదు. లేక మూడవ రోజు చేయాలి, 40 వ రోజు చేయాలి అని దినముల లెక్కయు లేదు. లేక ఇందు హల్వా లేక ఖిచడీ లేక షర్బత్ లేక నీరు మొదలగు వస్తువులను నిర్ణయించి యుండలేదు. చెనగలపై కలిమయె తయ్యిబ చదువవలెను లేక అన్నము ముందుంచి ఫాతిహా చదువ వలెను, సూరహ్‌లు, సూక్తులు నిర్ణయించి యుండ లేదు లేక వేరేదియు నిర్ణయించి యుండలేదు. కావున ఇవి అన్నియు ఎటువంటి ఆధారములు లేనివి. కాబట్టి వీటినన్నింటిని విడిచి పెట్టవలెను. సహాబాలు (రజియల్లాహు అన్‌హుమ్) ఎటువంటి నిర్ణయ నిబంధనలు లేకుండ పుణ్యమును పంపిరి. పై నిర్ణయ నిబంధనలు లేనిదే పుణ్యము పంపుటకు కుదురదు అనే అభిప్రాయమును కలిగి యుండుట గొప్ప పొరబాటు. కాబట్టి తౌబ చేసుకోవలెను. (ఫతావా మహ్మూదియ, జి3/90)

తలచినప్పుడు, ఈసాలె సవాబ్ చేయ వచ్చును. వాటి కొరకు ప్రత్యేక సమయమును, మరియు ప్రత్యేక సూరహ్‌లను నిర్ణయించు కొనుట, వాటిని అమలు పరచుట తప్పని సరి అని భావించుట బిద్‌అత్ అగును. హజ్రత్ షాహ్ అబ్దుల్ అజీజ్ ముహద్దిస్ దిహ్‌లవీ రహ్మతుల్లాహ్ అలైహి గారు ఇట్లు తెలిపిరి: ఈసాలె సవాబ్ కొరకు రోజు, సమయము, మరియు నెల నిర్ణయించు కొనుట బిద్‌అత్ అగును. హాఁ! పుణ్యము ఎక్కువగా లభించు సమయములలో చేయుటలో

ఎటువంటి లోపము లేదు. ఉదాహరణకు, రమజాన్ నెలలో ముస్లిమ్‌ల పుణ్య కార్యముల ఫలము 70 రెట్లు అధిక మగును. కాబట్టి ఇటువంటి సమయములలో చేయ వచ్చును. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు కూడ ఇటువంటి సమయములలో చేయుటను ప్రోత్సహించి యున్నారు. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ వ సిరాతె ముస్తఖీమ్, స. 95).

కాబట్టి మనము ఏదో ఒక ప్రత్యేక దినమునో, లేక ప్రత్యేక పద్ధతినో, లేక ప్రత్యేక కార్యములనో ఈసాలె సవాబ్ కొరకు ఎక్కువ పుణ్యఫల దాయిని అని భావించుట, లేక సున్నత్ అని భావించుట, లేక ఇతరుల తిట్లను, నిందలను తప్పించు కొనుటకు చేయుట తగదు. కాబట్టి ఇటువంటి వాటి నుండి దూరముగా యుండ వలెను. ఈసాలె సవాబ్ కొరకు ధర్మశాస్త్రము మనకు కలిగించిన సౌలభ్యములను, స్వతంత్రతను ఉపయోగించుకో వలెను. వీలైనంత వరకు ఈసాలె సవాబ్ నిష్కాపట్యముతో అల్లాహు తఆలాను సంప్రీతుని చేయుట కొరకు చేయ వలెను. పేరు ప్రతిష్టలు, స్వకల్పిత అలవాట్లు మొదలగు వాటి నుండి దూరముగా యుండ వలెను. ఇందులో గొప్పలు ప్రదర్శించుట, పేరు ప్రతిష్టల కొరకు చేయుట తగదు. దీనిని ఒక విందు పార్టీగా చేయుట కూడ తగదు.

13.7. 1. ఈసాలె సవాబ్ చేయు సాంప్రదాయక పద్ధతి

01. ఈసాలె సవాబ్ ఆచరించు సాంప్రదాయక పద్ధతి ఏమనగా మరణించిన పుణ్య పురుషుల కొరకు, మన బంధు వర్గము కొరకు దుఆ మరియు ఇస్తగ్‌ఫార్ క్రమము తప్పకుండా చేయు చుండ వలెను.

02. శక్తి కొలది దరూదె షరీఫ్, పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణము, కలిమయె షరీఫ్ మరియు తస్‌బీహ్‌లు చదివి వాటి పుణ్యమును ఈసాలె సవాబ్ చేయ వచ్చును. ముస్లిమ్‌లు ప్రతి రోజు మూడు పర్యాయములు దరూదె షరీఫ్, ఫాతిహా సురహ్, ఇఖ్‌లాస్ సూరహ్ చదివి, వాని పుణ్యమును మరణించిన మన బంధు వర్గమునకు పంపినచో, ఇన్షా అల్లాహ్, మనపై ఉన్న వారి హక్కు తీర్చిన వార మగుదుము.

03. నఫిల్ నమాజ్, రోజ, హజ్, ఖుర్బానీ మూలముగా కూడ శక్తి కొలది ఈసాలె సవాబ్ చేయ వచ్చును.

04. హలాల్ సంపద మూలముగా ఈసాలె సవాబ్ ఆచరించ వలెను. దీని కొరకు ప్రత్యేక సమయ నిర్ణయము గానీ, ప్రత్యేక వంటకముల నియమముగానీ చేయరాదు. దీని కొరకు హజ్రత్ యొక్క అవసరమూ లేదు. కానీ తలచినప్పుడు డబ్బులు గానీ, ధాన్యములు గానీ, వస్త్రములు గానీ, లేక ఏవస్తువైనను సరే మన పూర్వీకుల కొరకు అల్లాహ్ మార్గములో దానము చేసి, దాని పుణ్యమును మనము కోరిన వారికి చేర్చమని అల్లాహు తఆలాను ప్రార్థించ వచ్చును. ఈ పద్ధతినే మన ప్రవక్త రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ తెలిపి యున్నారు. దీనినే మన ప్రాచీన పుణ్య పురుషులు ఆచరించి మనకు మార్గదర్శకులై యున్నారు. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ వ సిరాతె ముస్తఖీమ్, స.171).

ఈ లోకమును విడిచి వెళ్ళిన, మన పూర్వీకులు, పుణ్య పురుషులు, మన ప్రియతమ బంధు మిత్రులు, మొదలగు వారి కొరకు మనము ఇచ్చు శ్రేష్టమైన బహుమానము, వారికి చేయు ఉన్నతమైన మేలు కూడ వారి కొరకు ఈసాలె సవాబ్ చేయుటయే. ఇదే మన ప్రేమకు, మన సత్సంబంధమునకు నిదర్శనమై యున్నది. కాబట్టి ప్రతి మనిషి, ప్రతి రోజు కొంత సమయమును కేటాయించి, తమ తల్లిదండ్రుల కొరకు, తమ పుణ్య పురుషుల కొరకు, బంధు మిత్రుల కొరకు దుఆ చేయ వలయును. వారి కొరకు ఎంతో కొంత ఈసాలె సవాబ్ చేయ వలయును. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ వ సిరాతె ముస్తఖీమ్, స.164).

హెచ్చరిక

01. మనము దానము చేయు వస్తువు, సంపద హలాల్ మరియు పరిశుద్ధమైనదై యుండ వలయును.

02. ఈసాలె సవాబ్ చేయువాని పుణ్యములో ఎటువంటి లోటు కలుగదు కదా ఇంకను ఇతరులకు పుణ్యఫలము కల్పించిన పుణ్యము కూడ లభించును. (షామీ).

03. ఫర్జ్‌లు మరియు వాజిబ్‌ల పుణ్యము పంపుట తగదు. కానీ నఫిల్ పనులు, నఫిల్ నమాజ్‌లు, ఖుర్ఆన్ పారాయణము, తస్బీహ్‌లు, ఫర్జ్ మరియు వాజిబ్ కాని పనుల యొక్క పుణ్యమును పంపుట తగి యున్నది. (షామీ).

04. ఏ నఫిల్ కార్యము కూడ ఫర్జ్‌తో సమానము కాజాలదు. కాబట్టి ఫర్జ్‌ను

తప్పక ఆచరించ వలెను. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ వ సిరాతె ముస్తఖీమ్).

ఇప్పుడు పై నియమ నిబంధనలను దృష్టి యందుంచుకొని సామాన్యముగా మానవులు ఆచరించు ఈసాలె సవాబ్ పద్ధతులను పరిశీలించెదము.

13.8. ఫాతిహా చదువుట

కొంత మంది, ముస్లిమ్‌లు మరణించిన తరువాత, వారికి పుణ్య ఫలమును కల్పించుట కొరకు, వండిన అన్నముపై ఫాతిహా సూరహ్ మరియు ఖుర్ఆన్ సూక్తులు మొదలగునవి చదువుదురు. దీనినే కొందరు ఖత్‌మె షరీఫ్ అని, మరి కొందరు ఫాతిహా సూరహ్ చదువుట చేత దీనిని ఫాతిహా షరీఫ్ అని పిలుతురు. (40 బిద్అతేc, స.14)

పైకి చూచుటకు ఈ కార్యము చాల మంచిదిగా కనబడును. కానీ ఈ పద్ధతిని మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు మరియు గడచిన పుణ్య పురుషులు ఆచరించి యుండ లేదు. కాబట్టి ఈ పద్ధతి నిస్సందేహముగా సాంప్రదాయ పద్ధతికి విరుద్ధముగా యున్నది. **"సాంప్రదాయ మునకు విరుద్ధమైనది మహా చెడ్డ కార్యము, దానిని విడిచి పెట్ట వలెను"** అని హజ్రత్ షాహ్ అబ్దుల్ అజీజ్ ముహద్దిస్ దెహ్లవీ రహ్మతుల్లాహ్ అలైహ్ గారి మూలముగా తెలియు చున్నది. ఇది ధర్మశాస్త్రము ప్రకారము మంచి కార్యమైనచో, మన పూర్వపు పుణ్య పురుషులు దీనిని విడిచి పెట్టి యుండేవారు కాదు. అన్నము ముందుంచి, ఫాతిహా సూరహ్, ఖుర్ఆన్ లోని ఆయత్‌లను చదువుట అనవసరమైన సాంగ్యమై యున్నది. దీనిని ఈసాలె సవాబ్ చేయుటకు ఇస్లామీయ పద్ధతి అని బావించుట మరియు దానిని క్రమము తప్పకుండ పాటించుట, బిద్అత్ అగును. మీరు పుణ్య ఫలములను పంప గోరినచో, పైన తెలుపబడిన సాంప్రదాయ పద్ధతిని అనుసరించ వలెను. ఇఖ్తిలాఫె ఉమ్మత్ వ సిరాతె ముస్తఖీమ్, స. 169).

13.9. జియారత్, ఫాతిహా, దినాలు, సాంవత్సరీకము మొదలగునవి

మయ్యత్ యొక్క బంధువులు మూడవ రోజు (జియారత్) 10 వ రోజు, 40 వ రోజు, సంవత్సరాంతమున అన్నము వండి ఇతరులకు విందు చేయుట బిద్అత్ అయి యున్నది. కావున ఇది నిషేధింపబడి యున్నది. ఇందులో చేయరాని

విషయములు, చెడులు అనేకము కలవు. అన్నింటి కన్నా ముఖ్యమైన విషయ మేమనగా, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు గానీ, అతని సహాబాలు గానీ, తాబియీన్ గానీ తబ్ యె తాబియీన్ గానీ ఇట్లు చేసినట్లు ఆధారములు లేవు. కాబట్టి ఇది మన సాంప్రదాయమునకు విరుద్ధమై యున్నది. అనగా ఇది బిద్అత్ అయి యున్నది. దీని వలన పాపము కలుగును. దీని మూలముగా చనిపోయిన వారికి పుణ్యము లభించుదు గానీ చేసిన వారికి, అందులో పాల్గొనిన వారికి, పాపము కలుగును. కాబట్టి ఈ పద్ధతిని విడిచి పెట్ట వలెను. (40 బిద్అతేఁ/20, ఇఖ్తిలాఫె ఉమ్మత్ వ సిరాతె ముస్తఖీమ్).

ఈసాలె సవాబ్ కొరకు జియారత్ (మూడవ దినము), 10 వ దినము, 40వ దినము చేయుట తప్పనిసరి అని భావించుట, వారి అజ్ఞానమునకు మూఢత్వ మునకు నిదర్శనములై యున్నవి. కారణ మేమనగా, పుణ్యమును పంపుట కొరకు ప్రత్యేకమైన రోజు ఏదియు నిర్ణయింప బడియుండ లేదు. అన్ని సమయాలలోను, అన్ని దినాలలోను, అన్ని నెలలలోను చేయవచ్చును. కాబట్టి ప్రత్యేకమైన సమయాలు నిర్ణయించు కొనుట మూఢత్వమే అయి యున్నది. పైన తెలిపిన సున్నత్ ప్రకారము వీటిని చేసి పుణ్యమును పూర్వీకులకు పంప వలెను. (40 బిద్అత్, స.36)

ఈసాలె సవాబ్ మామూలు వ్యక్తులకు కొరకు కానీ లేక పుణ్యపురుషుల కొరకు కానీ, పరలోకము చేరిన వారికి పుణ్యము చేకూర్చు ఉద్దేశ్యముతో భోజనము పెట్టుట అనునది కేవలము పేదల కొరకే పరిమితమై యున్నది. దానిని విందు భోజనము వలె అందరికి పెట్టుట తగదు. కేవలము పేదల కొరకు మాత్రమే అన్నము వండిన మంచిదే, కానీ యుక్త వయస్సు దాటిన వారు, తమ ధనము నుండి ఖర్చు చేసి వండించ వలెను. మృతుడు విడిచిన సంపద నుండి ఖర్చు చేయ దలచిన, వారసులందరి సమ్మతితో చేయ వలెను. మరియు వారసులందరు హాజరు కావలెను. (40 బిద్అతేఁ/21)

ధర్మ శాస్త్రానుసారము ఈసాలె సవాబ్ చేయండి. సామాన్య ముస్లిమ్‌ల ఆత్మలకు మరియు పుణ్యపురుషుల ఆత్మలకు కూడ పుణ్యమును చేకూర్చండి. వద్దని ఎవ్వరును ఆటంక పరుపరు. కానీ అల్లాహు తఆలాను ప్రసన్నుని చేయుట కొరకు సక్రమమైన పద్ధతిలో చేయండి.

13.10. గ్యార హ్ వీఁ

హజ్రత్ మహబూబ్ సుబ్‌హానీ రహ్మతుల్లాహ్ అలైహ్ గారి పేరుతో భోజనాదులు ఏర్పాటు చేయుట గ్యారహ్‌వీఁ షరీఫ్ పేరుతో ప్రఖ్యాతి గాంచి యున్నది. గ్యారహ్‌వీఁ మూలముగా **హజ్రత్ గౌసె ఆజమ్** రహ్మతుల్లాహ్ అలైహ్ **యొక్క ఆత్మకు పుణ్యము చేకూర్చుటయే ఉద్దేశ్యమైనచో, ఇది చాలా మంచి ఉద్దేశ్యమే. స్వాగతించ దగినదే. కానీ ఇప్పుడు మనము ఆచరించు చున్న విధానము అనగా తేదీ నిర్ణయించుట, ఫలానాయే వండాలి అని భావించుట, దానిని తబుర్రుక్‌గా భావించుట, గ్యారహ్‌వీఁ చేయక పోయినచో దరిద్రము, చెడు కలుగునని భావించుట, ఇవి యన్నియు తగదు. ఇవి యన్నియు బిద్అత్ అయి యున్నవి. బిద్అత్ నిషేధింపబడి యున్నది. కావున వాటిని చేయరాదు.**

హజ్రత్ పీరానె పీర్ రహ్మతుల్లాహ్ అలైహ్ కొరకు మరియు ఇతర పుణ్య పురుషుల కొరకు ఈసాలె సవాబ్ చేయుట మంచి కార్యమే. కాబట్టి కాలమును నిర్ణయించకుండ, యేదైనను, మనకు దానిని పేదలకు దానము చేసి, దాని పుణ్యము పుణ్యపురుషులకు పంప వలెను. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ ఔర్ సిరాతె ముస్తఖీమ్, స.165)

13.11. ఖుర్ఆన్ పారాయణము చేసి ప్రతిఫలము తీసుకొనుట

పవిత్రమైన ఖుర్ఆన్ పారాయణము చేసి దాని కొరకు, డబ్బులు తీసికొనుట, డబ్బులు ఇచ్చుట రెండును హరామ్ అయి యున్నవి. హరామ్ పని చేయుటచే శిక్ష కలుగును. డబ్బులు ఇచ్చి ఖుర్ఆన్ పారాయణము చేయించుటచే, పుణ్యమునకు బదులు శిక్ష కలుగును. అట్లే డబ్బులు తీసుకొని ఖుర్ఆన్ పారాయణము చేయుటచే, పుణ్యమునకు బదులు శిక్ష కలుగును. మనకు పుణ్యము లభించిననే అది ఈసాలె సవాబ్ చేయ గలము. మనకే లభించనిచో, మనము ఈసాలెసవాబ్ ఏమి చేయ గలము. అప్పుడు ఈసాలె సవాబ్ చేయు చున్నామని భావించుట పొరబాటే అగును. ఇక్కడ చదివే వారికి పుణ్యము లభించదు, మయ్యత్‌కు కూడ పుణ్యము లభించదు, కానీ డబ్బులు తీసుకొని చదివిన వాడు, డబ్బులు ఇచ్చి చదివించిన వాడు, ఇద్దరును, పాపమును చేసిన వారగు చున్నారు. (అహ్కామె షరీఅత్, 63, 40బిద్అతేఁ)

గమనిక : పైవానిని దృష్టి యందుంచు కొని ముస్లిమ్‌లు చేయ వలసిన దేమనగా: ఏసమయ మందైనను, ఏ సందర్భమైనను, డబ్బులు ఇచ్చి ఖుర్ఆన్‌ను చదివించి పాపమును కొని తెచ్చుకొన రాదు. ఎప్పుడైనను ఈసాలె సవాబ్ చేయ దలచినచో, వీలైనంత వరకు, తెలిసినంత వరకు స్వయముగా చదువ వలెను. బంధువులు, మిత్రులు ఎటువంటి బదులు ఆశించకుండ ఈసాలె సవాబ్ ఉద్దేశ్యముతో చదవ దలచిన వారిచేత చదివించవలెను. ఆ పుణ్యమును ఈసాలె సవాబ్ చేయ వలెను.

13.12. గౌరవ పూర్వకముగా సాష్టాంగ పడుట

పెద్దలను, గౌరవ పురుషలను, పుణ్యపురుషలను కలిసి నప్పుడు గౌరవ పూర్వకముగా వారికి సాష్టాంగ పడు ఆచారము కొందరిలో కలదు. ఇది హరామ్ అయి యున్నది. గౌరవ పూర్వకముగా సాష్టాంగ పడుట కుఫ్ర్ అయి యున్నది. కలయిక సమయమున వంగుట కూడ నిషేధించబడి యున్నది. కావున దీనిని చేయరాదు. (40 బిద్అతేఁ)

13.13 . మీలాదున్నబి పండుగ

కొందరు రబీవుల్ అవ్వల్ నెల, 12 వ తేదీన హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ యొక్క పుట్టిన రోజు పండుగను జరుపు కొనుట జరుగు చున్నది. ఈ కాలములో దీనిని సున్నత్ జమాత్ యొక్క శ్రేష్ఠమైన ఆచరణగా భావించుట జరుగు చున్నది. నిస్సందేహముగా **హజ్రత్ ముహమ్మద్** సల్లల్లాహు అలైహి వ సల్లమ్ **గారి విశిష్ఠ గుణములను, ఆయన ప్రవర్తనను, ఆయన అలవాట్లను ఉపన్యసించుట శ్రేష్ఠమైన ఆరాధనయే. మరియు విశ్వాసపు ఊపిరియై యున్నది. మన ప్రవక్త** సల్లల్లాహు అలైహి వ సల్లమ్ **గారి జననము నుండి పరమపదించు వరకు జీవితపు ప్రతి ఘడియ, ప్రతి భాగము, ప్రతి విషయము, ప్రతి సందర్భము, ప్రతి పలుకు, ప్రతి పనిని తెలియ జేయుట అల్లాహ్ యొక్క కారుణ్య సౌభాగ్యమును కలిగించునదై యున్నది. మన ప్రవక్త** సల్లల్లాహు అలైహి వ సల్లమ్ **గారి జీవితపు ప్రతి ఘట్టమును తెలుసుకొని, వాటిని తన నిజ జీవితములో ఆచరించుట ప్రతి ముస్లిమ్ కొరకు విధియై యున్నది.** (ఇఖ్తిలాఫె ఉమ్మత్ ఔర్ సిరాతె ముస్తఖీమ్/66, రాహె సున్నత్/160)

మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్, **గారి జీవితములోని ప్రతి ఘట్టము నీతిదాయకమై, జీవిత మార్గదర్శియై యున్నది.** మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ

సల్లమ్ గారి జననము, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి బాల్యము, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఇస్లామ్ కొరకు చేసిన కృషి, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి త్యాగము, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి జిక్ర్ మరియు ఆలోచన (ఫిక్ర్), మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ఆరాధనలు, మరియు నమాజ్, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి గుణవిశేషములు, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ఆకారము, జీవిత చరిత్ర, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి విజ్ఞానము, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు కూర్చొనుట, లేచుట, తిరుగుట, నిద్రించుట, మేల్కొనుట, కరుణించుట, క్షమించుట, ఓర్పు, చిరునవ్వు, ఒకటనేమిటి మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ప్రతి పని, ప్రతి విషయము, ఆయనగారి అనుచర సమాజమునకు హితోపదేశమై యున్నది. **కావున వాటిని నేర్చుకొనుట, నేర్పించుట, వానిని గురించి చర్చించుట, వాటిని ఆచరించమని బోధించుట మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ఉమ్మత్ (అనుచర సమాజము) యొక్క ఫర్జ్ అయి యున్నది.** (ఇఖ్తిలాఫెమ్మత్ ఔర్ సిరాతె ముస్తఖీమ్).

సంవత్సరములోని ప్రతి నెలలోను, మరియు నెలలోని ప్రతి వారములోను, వారములోని ప్రతి దినము, దినములోని ప్రతి గంట మరియు నిమిషములోను, ఏ సమయము కూడ మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి జీవిత విశేషములను వినుట, వినిపించుట, ఆక్షేపించబడి యుండ లేదు. ఇది జగడముతో కూడిన విషయము కాదు. కానీ కేవలము రబీవుల్ అవ్వల్ నెలలోని 12 వ తేదీని మాత్రమే దీని కొరకు ప్రత్యేకించి, ఆ రోజే మీలాద్ పండుగ జరుపు కొనుట, సమావేశమగుట, ఊరేగింపుగా వెళ్ళుట, ఈ రోజే పేదలకు అన్నదానము చేయుట మొదలగు కార్యములన్నియు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ మరియు ఆయన అనుచరులైన సహాబాలు, తాబియీన్, తబ్ యె తాబియీన్‌లు కూడ చేసియున్నారా? లేదా? అనేదే ప్రశ్న. (రాహెసున్నత్, స.160)

మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ప్రవక్త పదవి లభించిన తరువాత 23 సంవత్సరములు బ్రతికి యుండిరి. తరువాత 30 సంవత్సరములు ధర్మనిష్టాపరులైన నలుగురు ఖలీఫాల పాలన యుండెను. మరల 110 హిజ్రీ

వరకు శ్రేష్ఠులైన సహాబా (రజి) ల కాలము గడిచెను. సుమారు 220 సంవత్సరముల వరకు తబ్ యె తాబియీన్‌ల (రహ) కాలము గడిచెను. ప్రేమానురాగములు వారిలో సంపూర్ణముగా నుండెను. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిని వారు గౌరవించినంతగా ఎవరు గౌరవించ గలరు? కానీ వీరు మీలాద్ ఎందుకు చేయలేదు? ఇక్కడ గమనించ వలసిన విషయ మేమనగా, మీలాదున్నబీ సమావేశము వేరు విషయము. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి జీవిత విశేషముల ఉపన్యాసము వేరు విషయము. మొదటిది బిద్అత్, తరువాతది ముస్తహబ్ అయి యున్నది. (రాహె సున్నత్, స.161).

మిలాదున్నబీ కార్యక్రమములు ఏడవ శతాబ్ది ప్రారంభములో ప్రారంభ మైనవి. అనేకులు అనేక విషయమలను ఇందు చేర్చిరి. ఇప్పుడు కొన్ని సంవత్సర ములుగా ఈ పుట్టిన దినమును మీలాదున్నబీ పండుగ అనే గౌరవమును కూడ కల్పించి, పిలుచు చున్నారు. ఇదే రోజున ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు పరమపదించిరి. మరణించుటచే బాధ కలుగ వలెను, మరి వీరికి పండుగ ఎలా అయినది? దీని కొరకు వేల కొలది రూపాయలు అనవసరమైన ఖర్చు చేయు చున్నారు. ఇది కూడ నిషిద్ధమై యున్నది. మీలాదున్నబీ పండుగ పేరుతో ప్రతి సంవత్సరము క్రొత్త క్రొత్త విషయాలను కల్పించు చున్నారు. ఇవి యన్నియు ఇస్లామ్ యొక్క మౌలిక విశ్వాసములకు విరుద్ధమై యున్నవి. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ వ సిరాతె ముస్తఖీమ్, స.70)

రబీవుల్ అవ్వల్ నెలలో 12 వ తేదీన మీలాదున్నబీ పండుగ జరుపు కొనుట, ఈ సందర్భముగా దీపారాధన చేయుట, ఇష్టమొచ్చిన విషయాలను ఉపన్యసించుట, ఇష్టమొచ్చిన నాత్‌లు వినిపించుట, ఊరేగింపులు తీయుట, రౌజె షరీఫ్ (మన ప్రవక్త గారి సమాధి) యొక్క ఆకారమును తయారు చేయుట, బైతుల్లాహ్ షరీఫ్ యొక్క ఆకారమును తయారు చేయుట – ఈ విషయములన్నియు బిద్అత్ అయి వున్నవి. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఈ కార్యములను ఆచరించు అనుమతి ఇచ్చి యుండ లేదు. గడచిన పుణ్య పురుషులు వీటిని ఆచరించ లేదు. కావున ఇవి బిద్అత్ మరియు మార్గ భ్రష్టమై యున్నవి. మనము చేయు ఈ తెలివి తక్కువ కార్యములు, మన ప్రవక్త

హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ గారి ఎదుట ఉంచినప్పుడు ఆయన గారు ఎంత బాధపడెదరో కదా! ఇది కేవలము బిద్అత్‌కాదు, ఇది మన మతమును మార్చుటకు చేయు కుట్ర అయి యున్నది. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ వ సిరాతె ముస్తఖీమ్/172)

అల్లాహు తఆలా ముస్లిమ్‌ల నందరిని మన ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి సున్నత్‌లను అనుసరించు సౌభాగ్యమును ప్రసాదించు గాక! సమస్త విధములైన బిద్అత్‌లను విడిచి పెట్టు సద్బుద్ధిని కలిగించు గాక! ప్రళయ దినాన నన్ను, మిమ్ములను, ముస్లిముల నందరిని హ|జ్రత్ రసులుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి షఫాఅత్ (సిఫారసు) మరియు సాంగత్యము ప్రసాదించు గాక! (ఆమీన్) (ఇఖ్తిలాఫె ఉమ్మత్ వ సిరాతె ముస్తఖీమ్, స. 173)

13.14. సామూహికముగా దుఆ చేయుట

ఇస్లామ్ ధర్మ శాస్త్రానుసారము, సామూహికముగా చేయు ఆరాధనల తరువాత దుఆ సామూహికముగా చేయ వలయును మరియు వ్యక్తిగతముగా (విడి విడిగా) చేయు ఆరాధనల తరువాత దుఆ కూడ వ్యక్తిగతముగా (విడి విడిగా) చేసుకో వలయును. **హ|జ్రత్ రసులుల్లాహ్** సల్లల్లాహు అలైహి వ సల్లమ్ **గారి ద్వారా మరియు సహాబాలు మరియు తాబియీన్‌లు కూడ సున్నత్‌లు మరియు నఫిల్ నమాజ్‌ల తరువాత సామూహికముగా దుఆ చేసి నట్లు ఆధారములు లేవు. కాబట్టి సున్నత్‌లు మరియు నఫిల్ నమాజ్‌ల తరువాత సామూహికముగా కూర్చొని ఇమామ్ గారు దుఆ చేయుట మిగిలిన వారు ఆమీన్ పలుకుట సక్రమమైన పద్ధతి కాదు. దీనిని విడిచి పెట్ట వలెను. హా! ఎవరైనా పుణ్యపురుషుల దుఆలో పాలు పంచు కొనుట కొరకు ఇట్లు చేసిన లోపము లేదు. కానీ దీనిని అలవాటుగా చేసుకొనుట బిద్అత్ అగును.** (ఇఖ్తిలాఫె ఉమ్మత్ ఔర్ సిరాతె ముస్తఖీమ్, స. 99)

13.15. నఫిల్ నమాజ్‌లు సామూహికముగా చదువుట

ఏ యే ఆరాధనలను ఇస్లామ్ ధర్మశాస్త్రము విడి విడిగా, వ్యక్తిగతముగా చదువుటకు ఆదేశించినదో, వాటిని సామూహికముగా ఆచరించుట బిద్అత్ అగును. ఉదాహరణకు ఫర్జ్ నమాజ్‌లు సామూహికముగా ఆచరించ బడును. ఇస్లామ్ ధర్మశాస్త్రము వీటిని సామూహికముగా ఆచరించు ఆదేశమిచ్చి యున్నది. కానీ **నఫిల్ నమాజ్‌లు విడి విడిగా ఆచరించు ఆదేశమిచ్చి యున్నది. కాబట్టి**

నఫిల్ నమాజ్‌లు సామూహికముగా ఆచరించుటను మన పండితులు (ఫుఖహా) మక్రూహ్ మరియు బిద్అత్ అని తెలిపి యున్నారు. కాబట్టి షబె బరాత్, షబె మిత్‌రాజ్ మరియు షబె ఖద్ర్‌లో నఫిల్ నమాజ్‌ల కొరకు సమావేశమగుట, మరియు వాటిని సామూహికముగా ఆచరించుట మక్రూహ్ మరియు బిద్అత్ అయి యున్నది. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ ఔర్ సిరాతె ముస్తఖీమ్, స.79)

13.16. జనాజ నమాజ్ తరువాత దుఆ చేయుట

ఎవరైనా ముస్లిమ్ మరణించిన తరువాత అతని కుటుంబీకులు, అతనికి ప్రియమైన వారు, బంధు మిత్రులు మొదలగువారు మరణించిన వానికి అందజేయు శ్రేష్ఠమైన కానుక యున్ను, అతనికి చేయు గొప్ప మేలును, అతని పాప క్షమాపణ కొరకు అల్లాహ్‌తో దుఆ చేయుటయే. అతని మరణానంతరము, వ్యక్తిగతముగా అనగా విడి విడిగా ఏ సమయములో నైనను అతని కొరకు దుఆ చేయ వచ్చును. ఇందులో ఎటువంటి లోటు లేదు. ఇట్లు చేసినట్లు ఆధారములు కూడ కలవు. కానీ మరణించిన వారి కొరకు అందరూ కలిసి సామూహికముగా జనాజ నమాజ్‌లో దుఆ చేసినట్లు మాత్రమే ఆధారము లున్నవి. ఇదికాక వేరెచ్చటను మరణించిన వారి కొరకు అందరూ కలిసి సామూహికముగా దుఆ చేసినట్లు ధర్మశాస్త్రములో తెలుపబడ లేదు. (రాహెసున్నత్/205)

జనాజ నమాజ్ తరువాత దుఆ చేయ దలచిన, జనాజ నమాజ్ తరువాత ఎటువంటి ఆలస్యము చేయకుండ, జనాజను తీసికెళ్ళు సమయమున, ప్రతి ఒక్కరు తమ ఇష్టానుసారము దుఆ చేసుకో వలెను. కానీ హజ్రత్ రసులుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిని విషయములను మార్పు చేయుటకు ఎవ్వరికిని అనుమతి లేదు. హదీసు గ్రంథములలోను, హనఫీ పండితుల ప్రకారము జనాజతో పాటు జిక్ర్ చేయుటకు, ఖుర్‌ఆన్ పారాయణము చేయుటకు అవకాశము లేదు. ముఖ్యముగా గట్టిగా శబ్దముతో చేయుటకు అసలు అవకాశమే లేదు. అల్లాహు తఆలా మూడు సందర్భాలలో నిశ్శబ్దముగా యుండుటను ఇష్టపడు చున్నాడు. (1) ఖుర్‌ఆన్ పారాయణ సమయమున (2) యుద్ధమైదానము నందు (3) జనాజతో పాటు. (ఇఖ్తిలాఫె ఉమ్మత్ ఔర్ సిరాతె ముస్తఖీమ్/100, తఫ్‌సీరె ఇబ్నె కసీర్)

13.17. నమాజ్ తరువాత ము సాఫహ చేయుట

చాలా ప్రదేశములలో నమాజ్‌ల తరువాత ముసాఫహ (ఒండొరులు

రెండు చేతులను కలుపు కొనుట) చేయ అలవాటు కలదు. ఇస్లామీయ ధర్మశాస్త్రము బయట నుండి వచ్చిన వారు, ముందు సలామ్ చేసి తరువాత ముసాఫహ చేయుటను సున్నత్‌గా పేర్కొని యున్నది. కానీ కొందరు సమావేశములో కూర్చొని యున్నవారు, ఒక్కసారిగా లేచి ఒకరితో ఇంకొకరు, ముసాఫహ మరియు ముఆనఖ (ఆలింగనము) చేయు చున్నారు. ప్రాచీన పుణ్య పురుషులు ఇట్లు ఆచరించి యుండ లేదు. ఏ కారణము వల్లనో కానీ ఈ రోజులలో ఫజ్ర్, అస్ర్, పండుగ నమాజ్‌లు మరియు ఇతర నమాజ్‌ల తురవాత ముసాఫహ చేయు అలవాటు ఏర్పడి యున్నది. కావున అహలె సున్నత్ యొక్క ఉలమాలు దీనిని బిద్అత్ అని ఫత్వా ఇవ్వ వలసిన అవసర మేర్పడినది. **షేక్ అబ్దుల్ హఖ్ ముహద్దిస్, దెహల్వీ** రహ్మతుల్లాహ్ అలైహి **గారు, షరహె మిష్కాత్ అను గ్రంథములో బాబుల్ ముసాఫహ అనే విషయములో "కొంత మంది నమాజ్‌ల తరువాత మరియు జుముఅ నమాజ్ తరువాత, ముసాఫహ చేయు చున్నారు, ఇది సున్నత్ కాదు, బిద్అత్ అయి యున్నది" అని వ్రాసి యున్నారు.** (ఇఖ్తిలాఫె ఉమ్మత్ ఔర్ సిరాతె ముస్తఖీమ్, స.93)

"నమాజ్‌ల తరువాత ముసాఫహ చేయు అలవాటు మక్రూ అయి యున్నది. అసలు ముసాఫహ సున్నత్ అయి యున్నది. పైన పేర్కొనిన సందర్భాలలో ప్రాచీన పుణ్యపురుషులు ఆచరించి యుండక పోవుటచే, ఇది మక్రూహ్ మరియు బిద్అత్ అయి యున్నది" అని కొంత మంది హనఫీ పండిత శ్రేష్ఠులు, మరియు ఇతర శ్రేష్ఠ పండితులు తెలిపి యున్నారు.

దీని సారాంశ మేమనగా, **ఇస్లామీయ ధర్మశాస్త్రము ఏయే కార్యములు, ఏయే సందర్భాలలో ఆచరించుటకు అనుమతినిచ్చి యున్నదో వాటిని ఆ సందర్భాలలోనే ఆచరించ వలయును. వేరు సందర్భాలలో వాటిని ఆచరించిన అది బిద్అత్ అగును.**

13.18. మిఅ్‌రాజ్ రాత్రి

అల్లాహు తఆలా ఈ సమాజమునకు షబె మిఅ్‌రాజ్‌ను ప్రసాదించి గౌరవమును చేకూర్చెను. ప్రతి రోజు ఆచరించే నమాజ్‌లు తప్ప **షబె మేరాజ్ లో ప్రత్యేకమైన సాంప్రదాయ ఆచరణలు ఏవియు లేవు.** కేవలము ఉపన్యాసము కొరకు, మంచి పనులను చేయమని ఆదేశించుట కొరకు, చెడు పనుల నుండి

వారించుట కొరకు ముస్లిము లందరిని సమావేశ పరచుట ధర్మశాస్త్ర రీత్యా సమ్మతమై యున్నది. ఈ రాత్రిని కేవలము దీని కొరకే ప్రత్యేకించుటను గూర్చి కూడ ఎటువంటి ప్రమాణము లేదు. ఇదేవిధముగా షీరీనీ (స్వీట్) ఏర్పాటు చేయుటను గూర్చి కూడ ఎటువంటి ప్రమాణము లేదు. ఈ రాత్రి ప్రత్యేకమైన నఫిల్ నమాజ్‌లను మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు కానీ సహాబాలు కానీ తాబయీన్‌లు కానీ ఆచరించి నట్లు ఎటువంటి ఆధారములు లేవు. (ఫతావా మహ్‌మూదియా జి.3/284)

ప్రస్థుత కాలములో ప్రజలు షబె మిత్‌రాజ్‌లో అనేక విధాలైన అసమ్మతమైన కార్యములను, మరియు అనేక విధాలైన బిద్‌అత్ లను ఏర్పరుచుకొని యున్నారు. ఉదాహరణకు, మసీదులో సమావేశ మగుట, లైటింగ్ మరియు డెకరేషన్ చేయుట, మీనార్‌లపై లైటింగు ఏర్పాటు చేయుట, వీటి కొరకు అనవసరమైన ఖర్చు చేయుట, జిక్ర్, పారాయణము మరియు మిత్‌రాజ్ ఉపన్యాసముల కొరకు సమావేశ మగుట మొదలగునవి. ఏ యే కార్యములను మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఆచరించినట్లు ఆధారములుగలవో, ఆ కార్యములను మన ప్రాచీన పుణ్య పురుషులు, ముఖ్యముగా సహాబాలు మరియు వారి తరువాతి వారు, కట్టుదిట్టముగా అమలు పరచు చుండిరి. వాటిని విడిచి వేరు విధముగా కొద్దిగా కూడ ఆచరించేవారు కాదు. అట్లు వేరే విధముగా ఆచరించుట మార్గభ్రష్టమని భావించు చుండిరి. మన పూర్వపు పుణ్యపురుషుల జీవిత చరిత్ర ఎంత శ్రేష్ఠము, ఉన్నతము అయి యుండినదో చూడుము. (సున్నత్ వ బిద్‌అత్, స.405)

13.19. షబె బరాత్

షాబాన్ నెలలోని మధ్య రాత్రి. ఈ **"రాత్రి యందు నఫిల్ ఆరాధనలు ఆచరించుట, పగలు ఉపవాస ముండుట, వీలైతే రాత్రి స్మశానమునకు వెళ్ళి మరణించిన వారి పాప క్షమాపణ కొరకు అల్లాహు తఆలాతో దుఆ చేయుట – చేయ దగిన కార్యములు.** మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, వారి అనుచర సహాబాలు ఆచరించిన కార్యములను మన ప్రాచీన పుణ్యపురుషులు తప్పక ఆచరించెడి వారు. వాటిని మినహాయించి, ఏ దినమును

కానీ లేక ఏ రాత్రిని కానీ ఆరాధనల కొరకు ప్రత్యేకించు కొనువారు కాదు.. (సున్నత్ వ బిద్అత్, స.424, ఫతావా మహ్మూదియా, జి.3, స.253)

ప్రస్థుతము, మగ్రిబ్ నమాజ్ తరువాత నమాజ్, పారాయణము, మరియు దుఆ కొరకు ప్రజలు మసీదులలో సమావేశమగుట, ఉపన్యాసము లిచ్చుట, టపాసులు కాల్చుట, నఫిల్ నమాజ్‌లు సామూహికముగా (జమాత్‌తో) ఆచరించుట, స్మశానములలో సమావేశమై ఫంక్షన్‌లలో వలె ఏర్పాటులు చేసు కొనుట, హల్వా (మిఠాయి) ఏర్పాటు చేయుట మొదలగు కార్యము లన్నియు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, వారి అనుచర సహాబాలు ఆచరించిన ఆధారాలు లేవు. కావున వాటిని విడిచి పెట్ట వలెను. షబె బరాత్‌లో తహజ్జుద్ కొరకు జమాత్ చేయుట (సామూహికముగా తహజ్జుద్ ఆచరించుట) మక్రూ మరియు తగని కార్యము. కాబట్టి దీనిని విడిచి పెట్ట వలెను. ఈ రాత్రి ఆరాధనల కొరకు మసీదులలో సమావేశ మగుట కూడ నిషేధింప బడి యున్నది. షబె బరాత్ మరియు షబె ఖద్ర్‌ల అన్వేషణ కొరకు మరియు ఆరాధనల కొరకు మసీదులలో సమావేశ మగుట మక్రూ మరియు బిద్అత్ అయి యున్నది. (ఫతావా మహ్మూదియా, జి.3, స.253,267, 270)

13.20. షబె ఖద్ర్ (ఘనమైన రాత్రి)

నిస్సందేహముగా, పవిత్రమైన రమజాన్ మాసపు చివరి పది రాత్రుల వలె రమజాన్ నెల యంతయు జాగరణ చేయుట, ముస్తహబ్ అయి యున్నది. ఈ విషయము హదీసులలో కలదు. **“విశ్వాసము, పుణ్యఫలాపేక్ష కొరకు షబె ఖద్ర్‌లో ఆరాధనలు ఆచరించిన వాని పూర్వపు పాపములు క్షమించ బడును”** అని మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరని అబూహురైరహ్ రజియల్లాహు అన్హు గారు తెలిపి యున్నారు. (బుఖారీ, ముస్లిం). **“రమజాన్ మాసము లోని చివరి పది రోజు లందు షబె ఖద్ర్‌ను అన్వేషించుము”** అని మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరని ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు గారు తెలిపి యున్నారు. (బుఖారీ)

షబె ఖద్ర్‌లో పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథము అవతరింప బడినది. ఇది

వేయి రాత్రుల కన్నా శ్రేష్ఠమైనది. కావున ఈ రాత్రి మహత్యముతో కూడిన రాత్రి. ముస్లిమ్‌లు ఈ రాత్రి యందు విడివిడిగా అల్లాహు తఆలాను ఆరాధించ వలెను. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, రమజాన్ మాస మందలి అన్ని రాత్రు లందును ఖియామ్ (అనగా ఆరాధన కొరకు నిలబడుట) ను ప్రోత్సహించిరి. ఈ నెల చివరి పది రాత్రు లందు షబె ఖద్ర్‌ను అన్వేషింటకు ప్రేరేపించిరి. (సున్నత్ వ బిద్అత్, స. 407).

పై వాటిని బట్టి తెలియునదేమనగా, కేవలము రమజాన్ మాసము లోని 27 వ రాత్రి ప్రత్యేకించి మేల్కొనుట, ఆరాధించుట, పుణ్య ఫలముల కాలముగా భావించుట కాదు, ఆ మాస మంతయు వాటి కొరకు ఉపయోగించు కొన వలెను. కాబట్టి ఇది బిద్అత్ అయి యున్నది. ఇందు మేల్కొనుట, మరియు ఆరాధనలు చేయుటతో పాటు మీనార్‌లపై లైట్లు పెట్టుట, మసీదులలో లైటింగు ఏర్పాటు చేయుట, మొదలగునవి అధికము చేయబడినవి. వీటి వలన, ఎటువంటి లాభము గానీ ప్రయోజనము గానీ లేదు. వీటి అవసరము కూడ లేదు. అల్లాహు తఆలా మనల నందరిని ఇటువంటి తగని కార్యముల నుండి రక్షించు గాక! (ఆమీన్) (సున్నత్ వ బిద్అత్, స. 407).

13.21. ఆఖరీ చహార్ షుంబహ్ (చివరి బుధవారము)

హిందూ దేశములో సఫర్ నెలలోని చివరి బుధ వారము రోజున వాహ్యాళికి వెళ్ళి, ఆనందోత్సాహములతో జరుపుకొను ఆచారము కలదు. "ఆ రోజు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు వ్యాధి నుండి స్వస్థతను పొందిరని" ఒక తప్పుడు ప్రచారము కలదు. ఏ వ్యాధి మూలముగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి మరణము సంభవించినదో, ఆ వ్యాధి అదే రోజు నుండి ప్రారంభ మయినదని కూడ చెప్పుదురు. ఆ రోజు మన ప్రవక్త గారికి స్వస్థత చేకూరినందున, అన్నము మరియు షీరీన్ (తీపు) పంచి పెట్టుదురు. మరియు ఉద్యాన వనాదులందు విహరించుటకు వెళ్ళుదురు. ఈ విషయములకు సంబంధించి ఎటువంటి ఆధారములు లేవు. ఈరోజు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు స్వస్థత పొందినట్లు ఎటువంటి ఋజువును లేదు. ఇవి యన్నియు బిద్అత్ అయి యున్నవి. ఇవి పాప కార్యములు. కావున

ఇంతకు పూర్వము వీటిని ఆచరించి నందుకు బాధపడి, పశ్చాత్తాప పడి, తౌబ చేసుకొని, ఇక మీదట ఇటువంటి వాటి జోలికి పోకుండా, దూరముగా యుండ వలెను. (అహ్కామె షరీఅత్, స.11)

13.22. శుభకరము మరియు అరిష్ట దాయకమైన రోజులు

సఫర్ మాసమును కొందరు అరిష్టదాయకమని (చెడును కలిగించు నదని) భావింతురు. ముఖ్యముగా ఈ నెల మొదటి 13 రోజులు మిక్కిలి చెడును కలిగించునవిగా భావింతురు. ఈ నెలను తేరహ్ తేజీ అని కూడ అందురు. ఈ నెలలో పెండ్లిండ్లు చేయరు. వధూ వరులను కలువ నివ్వరు. ప్రయాణము చేయుటకు వెనుకాడుదురు. మరియు అనేక శుభ కార్యములను ఆచరించరు. **"సఫర్ మాసము వస్తువు కాదు, అనగా దీనిని అరిష్టదాయకమని భావించుట తప్పుదు అభిప్రాయమని"** హదీసు గ్రంథములలో కలదు.

ఇదే విధముగా **జిల్ ఖత్‌ద నెలను కూడ అనేకులు చెడుగా భావింతురు. దీనిని ఖాలీకా మహీనా (ఒట్టి నెల) అందురు. ఇది కూడ తప్పుదు అభిప్రాయమే. ప్రతి నెల 13-23, 8-18-28 తేదులను అరిష్టదాయకమని భావింతురు. ఇవి కూడ ఎటువంటి ఆధారము లేని మాటలే. రజబ్ నెలలో 26-27 తేదులలో ఉపవాసము లుందురు. మొదటి దానిని 'హజారీ', రెండవ దానిని 'లఖీ' అందురు.** అనగా మొదటి ఉపవాసము మూలముగా వెయ్యి ఉపవాసముల పుణ్యము, రెండవ ఉపవాసము మూలముగా లక్ష ఉపవాసముల పుణ్యఫలము లభించునని భావింతురు. ఉపవాస ముండుటలో ఎటువంటి దోషము లేదు, కానీ పైన తెలుపబడిన పుణ్యఫల ప్రాప్తి విషయముగా ఎటువంటి ఆధారములు లేవు. (40 బిద్అతేం, స.55)

---

14. ఇస్లామ్ మాసములు మరియు వాటి విశిష్టత

14. 1. ముహర్రముల్‌హరామ్

ఇస్లామ్ మాసములలో మొదటి నెల ముహర్రముల్ హరామ్ అయి యున్నది. ఇది అనేక విశిష్టలతో కూడి యున్నది. ముహర్రమ్, రజబ్, జిల్‌ఖత్‌ద,

జిల్ హిజ్జ – ఈ నాలుగు నెలలను ఇస్లామ్‌కు పూర్వము, మూఢత్వపు రోజులలో కూడ శ్రేష్టమైన నెలలుగా భావించు చుండిరి. ఇస్లామ్‌లో కూడ వీటికి మిక్కిలి ప్రాముఖ్యత విశిష్టత గలదు. **ముహర్రమ్ యొక్క పదవ రోజును 'యౌమె ఆషురహ్' అందురు.** యౌమె ఆషురహ్ అనేక శుభములతో కూడి యున్నది. "రమజాన్ ఉపవాసముల తరువాత ఆషుర యొక్క ఉపవాసము మిక్కిలి శ్రేష్టమై యున్నది. అల్లాహ్‌కు ఆషుర రోజు ఉపవాసము మిక్కిలి ప్రీతికరమైనది. **ముహర్రమ్ నెల 9 & 10 వ తేదీ, లేక 10 & 11 వ తేదీన ఉపవాస ముందుట, ఆషుర యొక్క సాంప్రదాయమై యున్నది. యూదుల వలె కేవలము 10 వ రోజు ఉపవాస ముండరాదని"** మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. **"ముహర్రమ్ నెల 10 వ తేదీ ఉపవాస ముందుట, గడచిన సంవత్సరపు పాపపరిహారమని"** మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరి.

హెచ్చరిక: అన్ని విధములైన బిద్అత్‌లను విడనాడ వలెను. వివరముల కొరకు ఉలామాలను సంప్రదించ వలెను.

14. 2. సఫరుల్ ముజఫ్ఫర్

ఇది ఇస్లామ్ మాసములలో రెండవ నెల అయి యున్నది. ప్రస్థుత కాలములో సఫర్ మాసమును అరిష్టదాయకమని భావించు చున్నారు. ఇది తప్పుడు అభిప్రాయము. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఈ విషయమును కఠినముగా తిరస్కరించిరి. ఈ నెలలో చివరి బుధ వారమును గూర్చి లేని పోని తప్పుడు అభిప్రాయములు ప్రబలి యున్నవి. వాటిని కూడ విడిచి పెట్ట వలెను.

14. 3. రబిఉల్ అవ్వల్

ఇది ఇస్లామ్ మాసములలో మూడవ నెల అయి యున్నది. ఇది శుభాలతో కూడిన మాసము. ఈ నెలలోనే మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి పుట్టుక, మరణము – రెండును సంభవించినవి. కావున మనము ఈ నెలలో ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి జీవిత చరిత్రను చదివి, దాని ప్రకారము మన జీవితమును గడుప వలెను.

14.4.రబీవుస్సానీ, 14.5.జమాదిఉల్ అవ్వల్, 14.6.జమాదిఉస్సానీ

ఈ మూడు నెలలోను ప్రజలు అనేక విధములైన తప్పుడు విషయములను, బిద్అత్‌లను కల్పించుకొని ఉన్నారు. వాటి నుండి దూరముగా యుండ వలెను.

14. 7. రజబుల్ మురజ్జబ్

ఇది ఇస్లామ్ మాసములలో ఏడవ నెల అయి యున్నది. ఇది గౌరవ ప్రదమైన నెలలో ఒకటి. ఇది శుభప్రదమైన నెల. **"రజబ్ నెల వచ్చినచో, ఓ అల్లాహ్! రజబ్ నెలలోను, షాబాన్ నెలలోను మా కొరకు బరకత్‌ను (సౌభాగ్యమును) ప్రసాదించుము, మరియు మమ్ములను రమజాన్ వరకు చేర్చుమని"** మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు దుఆ చేసినట్లు హదీసు గ్రంథములలో కలదు. ఈ నెలలోనే మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి ఇతర యే ప్రవక్తలకు లభించని గొప్ప సదవకాశము, 'గగన ప్రయాణము' (మేత్‌రాజ్) లభించినది. వివరములను ఉలమాలను అడిగి తెలుసుకో గలరు.

14. 8. షత్‌బానుల్ ముఅజ్జమ్

ఇది ఇస్లామ్ మాసములలో ఎనిమిదవ నెల అయి యున్నది. ఇది ఆరాధనలు మరియు క్షమాపణల కొరకు ప్రాధాన్యమును కలిగి యున్నది. **"ఈ నెల అనగా షత్‌బాన్ నెల, నా నెల, మరియు రమజాన్ నెల అల్లాహ్ నెల" అని మన ప్రవక్త** సల్లల్లాహు అలైహి వ సల్లమ్ **గారు తెలిపి యున్నారు.** (మిష్కాత్) ఈ నెలకు గొప్ప ప్రాధాన్యత, విశిష్టత గలదు. **ఇందు షబెబరాత్ అను ఒక శ్రేష్టమైన రాత్రి కలదు. ఈ రాత్రి యందు ఆరాధనలు చేయ వలెను, పగలు ఉపవాస ముండ వలెను.**

14. 9. రమజానుల్ ముబారక్

ఇది ఇస్లామ్ మాసములలో తొమ్మిదవ నెల అయి యున్నది. సౌభాగ్యముతోను, కరుణా కటాక్షములతోను మన్నింపుతోను, కూడి యున్న మాసము ఇది. ఈ నెల మొదటి తారీఖున స్వర్గపు ద్వారములు తెరువ బడును, మరియు నరకపు ద్వారములు మూయ బడును. షైతానులు బంధింప బడుదురు. ఫర్జ్ యొక్క పుణ్యము 70 ఫర్జ్‌లతో సమానము గాను, నఫిల్ యొక్క పుణ్యము ఫర్జ్‌తో సమానము గాను లభించును. ఈ మాసపు ఉపవాసములు విధి (ఫర్జ్)

కావింప బడి యున్నవి. రాత్రి ఆరాధనలు అనగా తరావీహ్ నమాజ్ సున్నత్ అయి యున్నది. ఈ నెలలోని మొదటి పది రోజులు, కారుణ్యముతోను, తరువాతి పది రోజులు మన్నింపుతోను, చివరి పది రోజులు నరకాగ్ని నుండి రక్షణ తోను కూడుకొని యున్నవి. చివరి పది రోజులు మిక్కిలి విశిష్టమై యున్నవి. చివరి పది రోజులలో పురుషులు మసీదుల లోను, స్త్రీలు ఇండ్లలోను 'ఇత్‌తికాఫ్' చేయ వలెను.

గమనిక: ఇంకను వివరముల కొరకు ఈ పుస్తకములోని 'రోజహ్ (ఉపవాసములు)' అను శీర్షికను చూడుము.

14. 10. షవ్వాలుల్ ముకర్రమ్

ఇది ఇస్లామ్ మాసములలో పదవ నెల అయి యున్నది. ఇది శుభప్రదమైన మాసము. ఈ మాసములో మోమిన్ యొక్క పాపములు క్షమించ బడును. ఈ నెలలో ఆరు ఉపవాసములుండు వారికి అత్యధిక పుణ్యము లభించును. ఈ నెలలో వివాహము చేయుట బరకత్ (సౌభాగ్యము) అయి యున్నది. ఈ నెలలోనే హజ్రత్ ఆయిష (రజి) గారి నికాహ్ అయినది. **ముస్లిమ్‌ల మొదటి పండుగ, ఈదుల్ ఫిత్ర్, ఈ నెల మొదటి తేదీన జరుపు కొందురు.**

14. 11. జిల్ ఖత్‌దహ్

ఇది ఇస్లామ్ మాసములలో పదనొకండవ నెల అయి యున్నది. గౌరవ ప్రదమైన మాసములలో ఇది ఒకటి. హజ్ విధియై యున్నవారు, ఈ నెలలో హజ్‌కు వెళ్ళుటకు ప్రయత్నములు ప్రారంభింతురు. మూఢ స్త్రీలు జిల్ ఖత్‌ద ను ఖాళీ (వట్టి, బోలు) చంద్రుడు అందురు. ఇందులో వివాహాది శుభ కార్యములు చేయుట చెడుగా భావింతురు. ఇట్లు భావించుట పాపమగును. తౌబ చేయ వలెను.

14. 12. జిల్ హిజ్జ

ఇది ఇస్లామ్ మాసములలో పండ్రెండవ నెల అయి యున్నది. ఇందులో అనేక శ్రేష్టతలు కలవు. ఈ నెలలోని మొదటి పది రోజులు, శ్రేష్టమై, మహత్వము తోను, కారుణ్యము తోను, సౌభాగ్యముతోను, మన్నింపుతోను కూడి యున్నవి. **ఈ నెల మొదటి తేదీ నుండి తొమ్మిదవ తేదీ వరకు ఉపవాసము లుండుట,**

పదవ తేదీ రాత్రి యందు జాగరణ చేసి అరాధనలు చేయుట అల్లాహ్‌కు మిక్కిలి ప్రీతి పాత్రమై యున్నవి. మామూలు రోజుల కన్నా జిల్‌హిజ్జా యొక్క మొదటి పది రోజుల ఆరాధనలు అల్లాహ్‌కు మిక్కిలి ప్రియమైనవని మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం గారు తెలిపి యున్నారు. ఈ రోజులలోని ప్రతి ఒక ఉపవాసము ఒక సంవత్సరపు ఉపవాసములతో సమానమై యున్నది. ఒక్కొక్క రాత్రి చేయు ఆరాధన లైలతుల్ ఖద్ర్ యొక్క ఆరాధనతో సమానమై యున్నది. (తిర్మిజీ, మిష్కాత్/128) అల్లాహు తఆలాకు జిల్ హిజ్జ మొదటి పది రోజులలో చేయు పుణ్య కార్యములు, ఇతర రోజులలో చేయు వాటి కన్నా మిక్కిలి ప్రీతికరమై యున్నవి. కాబట్టి పగలు ఉపవాస ముండ వలెను, రాత్రులందు ఆరాధనలు, ముఖ్యముగా తహజ్జుద్ నమాజ్ ఆచరించి పుణ్యములను అధికము చేసి కొను ప్రయత్నము చేయ వలెను. అరఫ రోజు యొక్క ఉపవాసము శ్రేష్టమై యున్నది.

ఈ నెలలోనే హజ్ ఆచరింప బడును. ఈ నెలలోనే ఈదుజ్జుహా (బఖర ఈద్) ఆచరింప బడును. ఇది ముస్లిమ్‌ల రెండవ పండుగ. తక్బీరె తషరీఖ్‌ను జిల్‌హిజ్జ యొక్క **9** వ తేదీన ఫజ్ర్ నమాజ్ నుండి **13** వ తేదీ అస్ర్ నమాజ్ వరకు ఐదు రోజులు చదువుట వాజిబ్ అయి యున్నది. ఈ నెలలో ఖుర్బానీ చేయ బడును. "ఖుర్బానీ దినములలో, ఆదమ్ సంతతి చేయు కార్యములలో, అల్లాహ్‌కు ఖుర్బానీ కన్నా ప్రియమైన కార్యము ఇంకొకటి లేదు" అని మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం గారు తెలిపి యున్నారు. (మిష్కాత్/128)

---

15. దినములు

15. 1. శుక్ర వారము (జుముఅ)

ఈ రోజు జుముఅ నమాజ్ ఫర్జ్ అయి యున్నది. ఈ రోజు మసీదులో సమావేశ మగుట, ఖుత్బా చదువుట (ఉపన్యాసము చేయుట), ఖుత్బా వినుట వాజిబ్ అయి యున్నవి. (అబూదావూద్) ఈ రోజు జుముఅ నమాజ్ కొరకు గుస్ల్ చేయుట, క్రొత్తవి లేనిచో పరిశుభ్రమైన దుస్తులు ధరించుట, (ఇబ్నె మాజ), మిస్వాక్ చేయుట, సువాసనను పూసు కొనుట, గోళ్ళు మరియు మీసములు కత్తిరించు

కొనుట సాంప్రదాయమై యున్నది. (బుఖారీ, ముస్లిమ్) **మసీదులో అగర్ బత్తి మరియు సువాసన కల్గించు వాటిని వెలిగించుట సాంప్రదాయమై యున్నది.** (మామూలాతె నబవీ)

ఈ రోజును, శ్రేష్టమైన రోజు అనియు, రోజుల సర్దార్ అనియు మన ప్రవక్త రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ **గారు తెలిపి యున్నారు.** (ఇబ్నెమాజ) **ఈ రోజును పండుగ దినమని హజ్రత్ ఉమర్** (రజి) **గారు తెలిపి యున్నారు. ఇదే రోజున హజ్రత్ ఆదమ్** (అలైహిస్సలామ్) **గారు సృష్టింప బడిరి. ఇదే రోజున హజ్రత్ ఆదమ్** (అలైహిస్సలామ్) **గారు భూమి పైకి దింప బడిరి. ఇదే రోజున పునరుత్థాన దినము కలుగును.** (ముస్లిమ్) **"యూదులకు శనివారము, క్రైస్తవులకు ఆదివారము, ముస్లిమ్‌లైన మనకు శుక్ర వారము విశిష్ట మైనది మరియు ప్రత్యేక ఆరాధనల కొరకు నిర్ణయింపబడి యున్నదని" మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్** సల్లల్లాహు అలైహి వ సల్లమ్ **గారు తెలిపి యున్నారు.** (బుఖారీ వ ముస్లిమ్)

శుక్ర వారపు ఫజ్ర్ నమాజ్ లో "అలిఫ్ లామ్ మీమ్, సజ్‌దా" సూరహ్‌ను, ఔర్ "దహ్‌ర్" సూరహ్‌ను చదువుట సాంప్రదాయమై యున్నది. జుముఅ నమాజ్ లో "జుముఅ" సూరహ్ మరియు "మునాఫిఖూన్" సూరహ్ లేక "అత్‌లా" సూరహ్‌ను "గాషియ" సూరహ్‌ను చదువుట మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ **గారి అలవాటై యుండెను.** అప్పుడప్పుడు వీటిని చదువక విడిచి పెట్టు చుండిరి. **"ఈ రోజు ఒక సమయ మున్నది, అందు దుఆ అంగీకరింప బడును"** అని మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. **"శుక్రవారము రోజు అస్ర్ మరియు మగ్‌రిబ్ నమాజ్‌ల మధ్య కూడ దుఆ అంగీకరింప బడునని"** మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. (ముస్లిమ్)

"శుక్రవారపు రాత్రి మరియు పగలు నా కొరకు దరూద్‌ను పఠింపుమని" మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. (మిష్కాత్) **"జుముఅ రోజున జుముఅ నమాజ్‌కు పూర్వము గానీ తరువాత గానీ "కహ్‌ఫ్" సురహ్‌ను పఠించిన వారి ఏడు రోజుల చిన్న చిన్న పాపములు క్షమించ బడునని"** మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. **"జుముఅ రోజు పగలు గానీ రాత్రి గానీ మరణించిన వారిని, అల్లాహు తఆలా వారి సమాధి శిక్ష నుండి**

రక్షించునని" మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. (తిర్మిజీ)

"జుముఅ నమాజ్ కొరకు అందరి కన్నా ముందు వచ్చు వారి కొరకు, అల్లాహ్ మార్గములో ఒంటెను ఖుర్బానీ చేసి నంతటి పుణ్య ఫలము లభించును. రెండవ వ్యక్తికి ఆవును ఖుర్బానీ చేసి నంతటి పుణ్య ఫలము, మూడవ వ్యక్తికి, పొట్టేలును ఖుర్బానీ చేసి నంతటి పుణ్య ఫలము లభించును. నాల్గవ వ్యక్తికి, కోడిని, ఐదవ వ్యక్తికి గ్రుడ్డుతో సమానమైన పుణ్య ఫలము లభించునని" మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. (బుఖారీ వ ముస్లిమ్) **జుముఅ నమాజ్ కు పూర్వము 4 రకత్‌త్‌లు, జుముఅ నమాజ్ తరువాత 4 మరియు 2 రకఅత్‌లు ఆచరించుట సాంప్రదాయమై యున్నది.** (బుఖారీ వ ముస్లిమ్) **జుముఅ రోజున ఖైలూల** (విశ్రాంతి) **చేయుట, జుముఅ నమాజ్ తరువాత భోజనము చేయుట శ్రేష్టమై యున్నది.** (బుఖారీ వ ముస్లిమ్)

15.2. శనివారము

ఈ రోజు అల్లాహ్ యొక్క ప్రత్యేకమైన ఆజ్ఞ అనగా ఫర్జ్ మరియు వాజిబ్ ఆచరణలు ఏవియు లేవు. మన ప్రవక్త రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి మూలముగా కూడ ఏ కార్యాచరణలు కూడ నిరూపింపబడి యుండ లేదు. కానీ ఆయన సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి కొన్ని సూచనలు ఉన్నవి. అవి: **(1).** ఈ రోజు ప్రయాణము చేయుట శుభప్రదమని తెలిపి యున్నారు. **(2).** యూదులు ఈరోజును గౌరవించుదురు, కావున వారిని అనుసరించినట్లు అగునని, ఈ ఒక్కరోజు మాత్రమే నఫిల్ ఉపవాస ముండుటను నిషేధించి యున్నారు. శుక్ర వారముతో కలిపి గానీ, లేక ఆది వారముతో కలిపి గానీ శనివారపు ఉపవాస ముండమని మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ముస్లిమ్‌లను ఆదేశించి యున్నారు. (తిర్మిజీ, మత్‌మూలాతె నబవీ)

15.3. ఆది వారము

ఈ రోజు అల్లాహ్ యొక్క ప్రత్యేకమైన ఆజ్ఞ అనగా ఫర్జ్ మరియు వాజిబ్ ఆచరణలు ఏవియు లేవు. కానీ మన ప్రవక్త రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు సోమ వారముతో కలిపి ఆది వారపు ఉపవాసము ఆచరించి నట్లు ఆధారములు కలవు. **"మన ప్రవక్త రసూలుల్లాహ్** సల్లల్లాహు అలైహి వ సల్లమ్

గారు, ఒక నెలలో ప్రారంభపు శని, ఆది, సోమ వారములలో అనగా మూడు రోజులు ఉపవాసము లుండెడి వారు, రెండవ నెలలో, నెల ప్రారంభపు మంగళ, బుధ, గురు వారములలో అనగా మూడు రోజులు ఉపవాస ముండిరని" హదీసు గ్రంథములలో కలదు. (తిర్మిజీ)

15.4. సోమ వారము

ఈ రోజు అల్లాహ్ యొక్క ప్రత్యేకమైన ఆజ్ఞ అనగా ఫర్జ్ మరియు వాజిబ్ ఆచరణలు ఏవియు లేవు. కానీ మన ప్రవక్త రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి కార్యాచరణలు ఇట్లుండినవి. (1) **"సోమ వారము మరియు గురు వారము దాసుల ఆచరణలు అల్లాహు తఆలా యొక్క దర్బారులో ఉంచ బడును. కాబట్టి నేను ఆరోజులలో ఉపవాసముతో యుండుటను ఇష్టపటు చున్నాను, అని"** మన ప్రవక్త రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు పలికిరి. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఉపవాస ముందుట కొరకు ఆరోజుల కొరకు ఎదురు చూచు చుండిరి. (తిర్మిజీ) శని ఆది సోమ వారములలో ఉపవాస ముండి నట్లు ఇంతకు ముందే తెలుపబడి యున్నది. (తిర్మిజీ)

ఇది శుభ ప్రదమైన రోజు. (1) ఈ రోజు **మన ప్రవక్త రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు జన్మించిరి.** (2) ఇదే రోజు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి **ప్రవక్త పదవి లభించినది.** (3) ఇదే రోజు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు **మదీనకు వలస వెళ్ళిరి.** (4) ఇదే రోజున మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు **మక్కా నగరమును జయించిరి.** (5) ఇదే రోజు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు **ఈ లోకము నుండి పరలోకమునకు పయనమైరి.**

15.5. మంగళ వారము

ఈ రోజు అల్లాహ్ యొక్క ప్రత్యేకమైన ఆజ్ఞ అనగా ఫర్జ్ మరియు వాజిబ్ ఆచరణలు ఏవియు లేవు. కానీ **రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్** గారు, నెల ప్రారంభపు మంగళ, బుధ, గురు వారములలో అనగా మూడు రోజులు ఉపవాస ముండిరి. అనగా ఈ రోజు ఉపవాస ముందుట సాంప్రదాయమై యున్నది. ఈ రోజును అరిష్ట సూచకముగా భావించుట అల్లాహ్ యొక్క ధర్మ

శాస్త్రమునకు, మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి సాంప్ర దాయమునకు విరుద్ధమై యున్నది. (మత్‌మూలాతె నబవి)

15.6. బుధ వారము

ఈ రోజు అల్లాహ్ యొక్క ప్రత్యేకమైన ఆజ్ఞ అనగా ఫర్జ్ మరియు వాజిబ్ ఆచరణలు ఏవియు లేవు. కానీ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఈ రోజు సాధారణముగా నఫిల్ ఉపవాస ముంచు చుండిరి. "సంవత్సర మంతయు ఉపవాసము లుండక, బుధ వారము మరియు గురు వారము ఉపవాస ముండినచో, వారిని సంవత్సర మంతయు ఎడతెరపి లేకుండా ఉపవాస ముందు వానిగా పిలువ బడుదురని" మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. (తిర్మిజీ, మత్‌మూలాతె నబవీ)

15.7. గురు వారము

ఈ రోజు అల్లాహ్ యొక్క ప్రత్యేకమైన ఆజ్ఞ అనగా ఫర్జ్ మరియు వాజిబ్ ఆచరణలు ఏవియు లేవు. ఈ రోజు యొక్క ప్రత్యేకత సోమ మరియు బుధవారముల శీర్షికన ప్రస్తావించబడి యున్నది. మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు, నఫిల్ ఉపవాసము ఉండుట కొరకు, సోమ మరియు గురు వారముల కొరకు ఎదురు చూచు చుండిరి. ఈ రోజు ప్రయాణము చేయుట మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి అలవాటై యుండెను. (మత్‌మూలాతె నబఖీ.)

ముఖ్య విషయములు

బుఖారీ షరీఫ్ హదీస్ గ్రంథములో మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఇట్లు తెలిపిరని యున్నది: **ఛోత్ అనగా వ్యాధి ఒకరి నుండి ఇంకొరికి వచ్చుట (అంటు కొనుట) అనునది ఏమియు లేదు. మరియు శకునము చూచుట తగదు. దాని నుండి ఎటు వంటి మేలు గానీ కీడు గానీ కలుగదు. గుడ్లగూబ వలన కూడ ఎటు వంటి అరిష్టము కలుగదు. అలాగే "సఫర్" నెలలో కూడ ఎటువంటి చెడు (అరిష్టము) లేదు. మరియు కార్తీ, నక్షత్రము, వాస్తు మొదలగు వాటి వలన కూడ ఎటువంటి మేలు కానీ కీడు కానీ జరుగదు.** చాలా మంది ఈ ఇల్లు వాస్తు ప్రకారమున్నదా? ఈ అంగడి వాస్తు

ప్రకారమున్నదా? అని మధన పడుచుందురు. నిజానికి, ఇస్లామ్ ధర్మ శాస్త్రములో వాస్తు మొదలగునవి ఏమియు లేవు. మనము ముస్లిమేతరులతో కలసి మెలసి యుంటున్నాము. ఇది దాని ప్రభావమే. ముస్లిమ్‌లు కూడ వారి మూఢ నమ్మకాలకు బలై పోవు చున్నాడు. ఇవి అన్నియు షిర్క్ అయి యున్నవి. షిర్క్ చేయు వారికి నరక శిక్ష లభించును.

గమనిక: పైన పేర్కొన బడిన వాటి సారాంశమేమనగా, రోజులో గానీ లేక స్థలములో గానీ మంచి చెడు కల్గించు గుణము లేదు. కానీ **ప్రతి విషయములోను మంచి చెడు అనునవి అల్లాహ్ మూలముగా కలుగు చున్నవి.** కాబట్టి మానవుడు ఎటువంటి స్థితి సంభ వించినను, అల్లాహ్‌తో సంప్రీతుడై యుండ వలెను. అల్లాహు తఆలా సమస్త ప్రజలను ఘోర పాపమైన షిర్క్ నుండి రక్షించుగాక. (ఆమీన్)

---

16. శ్రేష్టమైన రాత్రులు

కొన్ని రాత్రులు శ్రేష్టమై యున్నవి. ఆ రాత్రులలో దుఆ చేసిన అంగీకరింప బడును. దుఆ రద్దు చేయ బడదు. అవి: **శుక్రవారపు రాత్రి, రజబ్ నెలలోని మొదటి రాత్రి, షబె మిత్‌రాజ్, షబె బరాత్, షబె ఖద్ర్, ఈదుల్ ఫిత్ర్** (రమజాన్ పండుగ) **మరియు ఈదుజ్జుహా** (బక్రీదు పండుగ) **ల రాత్రులు, జిల్‌హిజ్జా నెలలోని మొదటి పది రాత్రులు** – ఈ రాత్రులలో అల్లాహ్‌ను ఆరాధించ వలెను, తహజ్జుద్ నమాజ్ ఆచరించ వలెను, అల్లాహ్‌తో పాప క్షమాపణ కోరుకో వలెను. బరకత్ కొరకు దుఆ చేయ వలెను.

---

* సంతోషము కొరకు పాపమును చేయకు, సంతోష మంత మగున, కానీ పాపము మిగిలి పోవును *

* బాధలలో పుణ్యకార్యమును విడిచి పెట్టకు, బాధలు తీరిపోవును, పుణ్యము మిగిలి పోవును *